WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఏప్రిల్ 1, 2025 | సంపుటి - 21 | సంచిక 195 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## రెండురోజులు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్, నినాదం: రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం బయటకు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం చల్లని ముచ్చట చెప్పింది. రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మంగళవారం రాత్రి నుంచి ఏప్రిల్ 3 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వాన పడే అవకాశం ఉందని వెల్లడించింది.



TV3 CHANNEL

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలవాల్సిందే

స్థానిక సంస్థల బలోపేతం మనకే సాధ్యం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

2



పెద్దమొత్తంలో సంచుల్ని రైల్లోకి ఎక్కిస్తున్న వ్యక్తులు

# బోగీల్లో రేషన్ రైస్..
# రైల్లో నో పోలీస్

## పెద్దపల్లి టు వీరూరు

### మహారాష్ట్రకు కోట్ల రూపాయల బియ్యం
### ఆయా స్టేషన్ల నుండి రవాణా
### పాత నిల్వలతో కొత్త దందా
### రైల్వే పోలీసుల తీరుపై అనుమానాలు



రైలు బోగీల్లోకి ఎక్కిస్తున్న పీడీఎస్ బ్యాగులు

సుల్తానాబాద్,మార్చి31(నినాదం):

పేదల బియ్యం పంపిణీని సన్నబియ్యంతో సర్కారు సంస్కరించినా పాత బియ్యం దందా ఆగటంలేదు. ఏండ్ల తరబడీ వేళ్లానుకున్న సదరు స్మగ్లర్లు, పై విషయం గమనించి టన్నుల కొద్ది బియ్యాన్ని ముందే అక్రమంగా నిల్వచేసుకున్నారు.అలా దాచుకున్న బియ్యాన్ని పొరుగున గల మహారాష్ట్రకు నిత్యం తరలిస్తున్నారు. తద్వారా కోట్ల రూపాయలు గడిస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం వీళ్లు జిల్లాలోని కొలనూరు రైల్వే ప్లాట్ ఫామ్ పై కనిపించగా నినాదం తన కెమెరాలో బందించింది.

### దోచిన బియ్యాన్ని దాటిస్తున్నరు..

పేదల పంపిణీ పేరుతో ఏటా సుమారు రూ 10 వేల కోట్లు బ్లాక్ మార్కెట్ కు వెళ్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దొడ్డు బియ్యానికి స్వస్తి పలికి సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం సంస్కరించబడ్డ ఆ పథకాన్ని సైతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించింది. కాగా అప్పటికే పెద్ద మొత్తంలో ఎస్కేఇలు ఎగ్గొట్టిన జిల్లాలోని పలువురు మిల్లర్లు,దొంగల వద్ద భారీ మొత్తంలో పాతబియ్యం నిల్వలు ఉండిపోగా,ఆ బియ్యాన్ని అక్రమార్కులు ప్రస్తుతం పక్క రాష్ట్రానికి తరలించుకునే పనిలో పడ్డారు.

### వీరూరు సేటు.. కొత్త రూటు..

రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా పక్క రాష్ట్రాలను కలిపే అన్ని రహదారులూ కట్టుదిట్టమయ్యాయి. దీంతో అక్రమార్కులు ఓ సరికొత్త రూట్ ఎంచుకున్నారు. పలు రైళ్ల ద్వారా ఆయా స్టేషన్ల నుండి బియ్యాన్ని తరలిస్తున్నారు. జిల్లాలోనికొలనూరు,ఓదెల,పొత్కపల్లి, రాఘవాపూర్,పెద్దంపేట,రామగుండం మొదలగు రైల్వే స్టేషన్ల గుండా టన్నులకొద్దీ బియ్యాన్ని మహారాష్ట్రలోని వీరూరుకు తరలిస్తున్నారు.కాగా ఈ ప్లాన్ మొత్తానికీ సూత్రధారుడు ధనార్జనే 'గజ్జి'గా మార్చుకున్న వీరూరుకు చెందిన ఓ సేటని తెలిసింది.పంపకాల విషయంలో కొంతకాలం స్తబ్దుగా ఉండి అక్కడి పరిస్థితులన్నీ ఆదీనంలోకి రాగానే రెండు నెలల క్రితం ఈ రైల్ దందాను ప్రారంభించినట్లు సమాచారం.

### రైల్వే పోలీసులపై ఆరోపణలు..

ఇలా ఉండగా పట్టపగలు ప్లాట్ ఫామ్లపై వందలకొద్దీ పీడిఎస్ రైస్ సంచుల్ని ఉంచి రైలు బోగీల్లోకి ఎక్కిస్తుంటే సంబంధిత పోలీసులు ఎందుకు ప్రశ్నించటంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. పోలీసుల మౌనానికి కారణం నెల నెలా వారికి అందుతున్న మామూళ్లేనని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దొంగలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు గైకొని ఈ రేషన్ మాఫియాకు అడ్డుకట్టవేయాలని కోరుతున్నారు.



ప్లాట్ ఫామ్‌పై ధర్జాగా పిడీఎస్ సంచుల నిల్వలు

# భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా..?

- హెచ్‌సీయూలో స్టూడెంట్స్ లాఠీచార్జ్ దారుణం
- పోలీసుల చర్యలతో భయానక వాతావరణం
- విద్యార్థులంటే ప్రభుత్వానికి మానవత్వం లేదా
- బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆగ్రహం



భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించాల్సిన గత్యంతరం ఏంవచ్చిందని, హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ చేయడం దారుణమని బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

హైదరాబాద్, మార్చి31(నినాదం):

సోమవారం మీడియాతో కేంద్ర మంత్రి బండి మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములకు సంబంధించి మీడియాలో వచ్చిన దృశ్యాలు చూసి తెలంగాణ సమాజంలో బాధపడని వ్యక్తి లేడన్నారు. విద్యార్థులను మానవత్వం లేకుండా లాక్కెళ్లడం దారుణమన్నారు. హెచ్‌సీయూలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. అమ్మాయిలను ఈడ్చుకెళ్తున్న వీడియోలు చూస్తే బాధేస్తోందన్నారు. ఆ వీడియోలను చూసి ప్రతీఒక్కరూ చలించి పోయారన్నారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా అంటూ వ్యాఖ్యలు చేశారు.

2

## హెచ్‌సీయూ వద్ద భారీ బందోబస్తు

యూనివర్సిటీలోని 400 ఎకరాలను బుల్డోజర్ లతో చదును చేసేందుకు యత్నించడంతో భగ్గుమన్న విద్యార్థి సంఘాలు, యూనివర్సిటీ సిబ్బంది



## ఆ భూములతో హెచ్‌సీఏకు
# సంబంధం లేదు

- అవి పక్కాగా ప్రభుత్వ భూములేనని వెల్లడి
- తేల్చి చెప్పిన తెలంగాణ ప్రభుత్వం



2

హైదరాబాద్,మార్చి31(నినాదం):

హెచ్‌సీయూ భూములపై బీజేపీ నేతల విమర్శలతో తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అక్కడ ఉన్న 4 వందల ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ప్రాజెక్టులో హెచ్‌సీయూ భూమి లేదని ప్రభుత్వం తెలిపింది. మేమే భూయజమానులమని కోర్టు ద్వారా నిరూపించుకున్నామని, ప్రైవేట్ సంస్థకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని.. న్యాయ పోరాటంతో దక్కించుకున్నామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. వేలం, అభివృద్ధి పనులు

## హెచ్‌సీయూ భూములు అన్యాక్రాంతం చేయొద్దు

రిజిస్ట్రార్ కీలక ప్రకటన



## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

- గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం
- సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

2

హైదరాబాద్,మార్చి31(నినాదం):

ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది.

## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

- 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
- అధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి వీడియో కాన్ఫరెన్స్

2

## ఛత్తీస్గఢ్‌లో మరోమారు కాల్పులు

ఎన్‌కౌంటర్‌లో మహిళా మావో రేణుక హతం

సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ సరిహద్దు గ్రామాలైన నెల్గోడ, అకేలి, బెల్నార్‌లోని బైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో రేణుక అలియాస్ బాను అనే మహిళా మావోయిస్టు మృతి చెందారు.



## బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం

ఆదేశాలు జారీ చేసిన డీజీపీ జితేందర్

హైదరాబాద్, నినాదం:

బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈమేరకు డీజీపీ జితేందర్ ఆదేశాలు జారీచేశారు. సీఐడీ అదనపు డీజీ పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు చేపట్టనుంది.

2




## మళ్లీ పెరిగిన టోల్‌చార్జీలు

నేటి నుంచి అమల్లోకి..

హైదరాబాద్, నినాదం:

హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ చార్జీలు మరోసారి పెరిగాయి. పెరిగిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడించింది.

## అంతకంతకూ పెరుగుతున్న పసిడి ధరలు

తులం ధర లక్షకు చేరుకుంటుందని అంచనా

2



# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు



వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ– డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి–వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నట రాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావే శంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరా బాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవ త్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవా లని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరా బాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ప్లాన్ చేస్తోంది. హైదరా బాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైద రాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిది ద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవ డానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరా బాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందిం చటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ –టె–క్నాలజీలో ప్రతి భావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ– సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావి స్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దే శంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబ డాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ– సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండిరగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాల యాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు– చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి–కై–న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావ డానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయం లోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు–లో ఉంచాలని అన్నారు.




## బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు

ఇందులో ఐజీ ఎం.రమేష్‌తోపాటు ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి , అదనపు ఎస్పీ చంద్రకాంత్, శంకర్‌లను సభ్యులుగా నియమించారు. 90 రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై ఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ పంజాగుట్టతోపాటు సైబరాబాద్ మియాపూర్‌లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ నటులతోపాటు యూట్యూబర్స్, టీవీ యాంకర్లు 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కూడా సిట్‌కు బదిలీ చేశారు. కొంతకాలంగా బెట్టింగ్‌యాప్స్ వల్ల ఎంతోమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేస్తున్న పలువురు సినీ యాక్టర్లకు నోటీసులు పంపి కేసు నమోదు చేశారు.

## రెండురోజులు తేలికపాటి వర్షాలు

భూ ఉపరితలం వేడెక్కడంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఏప్రిల్ 4న వర్ష ప్రభావం తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఏప్రిల్ 2, 3 తేదీల్లో పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.

## మళ్లీ పెరిగిన టోల్‌చార్జీలు

**హైదరాబాద్, నినాదం:**

హెచ్?ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్‌ఆర్‌ను ఐఆర్?బీ సంస్థ రెండేండ్ల క్రితం 30 ఏండ్ల కాలానికి లీజు తీసుకుంది. నిబంధనల ప్రకారం ఏటా 5 శాతం వరకు టోల్‌ఛార్జీలను పెంచుకునే వెసులుబాటు సంస్థకు కల్పించింది. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ చార్జీలు మరోసారి పెరిగాయి. పెరిగిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడిరచింది. హెచ్?ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్‌ఆర్‌ను ఐఆర్?బీ సంస్థ రెండేండ్ల క్రితం 30 ఏండ్ల కాలానికి లీజు తీసుకుంది. నిబంధనల ప్రకారం ఏటా 5 శాతం వరకు టోల్‌ఛార్జీలను పెంచుకునే వెసులుబాటు సంస్థకు కల్పించింది. ఇందులో భాగంగా టోల్? ధరలను పెంచింది. దీని ప్రకారం కారు, జీపు, వ్యాన్, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు 10 పైసలు పెంచింది. దీంతో ప్రస్తుతం కిలోమీటర్‌కు రూ.2.34గా ఉన్న చార్జీలు రూ.2.44కు పెరిగాయి. అదేవిధంగా మినీబస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు 20 పైసలు వడ్డించింది. దీంతో ప్రస్తుతం ఉన్న రూ.3.77 నుంచి రూ.3.94కు చేరింది. 2 యాక్సిల్ బస్సులకు కిలోమీటర్‌కు రూ.6.69 నుంచి రూ.7కు పెంచింది. భారీ వాహనాలకు కిలోమీటర్‌కు రూ.15.09 నుంచి రూ.15.78కు పెంచింది. ప్రతి ఏడాది ఏప్రిల్ 1న టోల్‌చార్జీలను సంస్థ పెంచుతూ వస్తున్నది. ఇందులో భాగంగా గతేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జూన్ నుంచి పెరిగిన చార్జీలు అమల్లోకి వచ్చాయి. తాజాగా మరోసారి చార్జీలను పెంచింది.

## ప్రధాని ప్రైవేట్ సెక్రటరీగా నిధి తివారీ

### విదేశాంగ విధానంలో పట్టున్న అధికారి

**న్యూఢిల్లీ :**

విదేశాంగ విధానంలో మంచి పట్టు ఉన్న ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారినిధి తివారీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా నియమితులయ్యారు. వివిధ హోదాల్లో పనిచేసిన ఆమె అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఆమెను ప్రధాని ప్రైవేట్ సెకక్రటరీగా ఎంపిక చేశారు. పీఎంవోలో చేరడానికి ముందు నిధి తివారీ విదేశాంగ మంత్రిత్వశాఖలో పని చేశారు. ఆమె నిరాయుధీకరణ, అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో బాధ్యతలు నిర్వర్తించారు. అంతర్జాతీయ సంబంధాల మెరుగుదలలో ఆమెకు ఉన్న నైపుణ్యమే పీఎంవోలో కీలక పాత్ర పోషించే స్థాయికి తీసుకొచ్చింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్‌కు ఫారెన్ అండ్ సెక్యూరిటీ–కి చెందిన అంశాలను నేరుగా ఆయనకు నివేదించడంలో కీలకపాత్ర వహించారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆమె నియామకాన్ని ఆమోదించింది. డీవోపీటి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. వారణాసిలోని మెహమూర్‌గంజ్‌కు చెందిన నిధి తివారీ.. సివిల్ సర్వీసెస్ పరీక్షలో 96వ ర్యాంక్ సాధించారు. 2014 బ్యాచ్‌కు చెందిన ఈమె గతంలో వారణాసిలోవాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా కూడా పని చేశారు. 2023 జనవరి 6 నుంచి ప్రధాన మంత్రి కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. తొలుత 2022లో ఆమె అండర్ సెక్రటరీగా చేరారు. ప్రస్తుతం డిప్యూటీ సెక్రటరీగా వ్యవహరిస్తున్న నిధి.. కొత్త బాధ్యతలను త్వరలో చేపట్టనున్నారు. అందుకు సంబంధించిన ఆదేశాలు త్వరలో వెల్లడిరచనున్నామని డీవోపీటీ ఒక ప్రకటనలో పేర్కొంది.

## అంతకంతకూ పెరుగుతున్న పసిడి ధరలు

న్యూఢిల్లీ :

బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని ఓ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని ఆ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025–26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది. 2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడిరచింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టు–బడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రి–టైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టు–బడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.

## హెచ్‌సియూ భూములు అన్యాక్రాంతం చేయొద్దు

గచ్చిబౌలి భూములపై హెచ్‌సీయూ రిజిస్ట్రార్ సోమవారం కీలక ప్రకటన చేశారు. యూనివర్సిటీ– భూమిని అన్యాక్రాంతం చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పర్యావరణం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యూనివర్సిటీకి కేటాయించిన భూమిని బదిలీ చేయాలి అంటే విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక మండలి అధికారిక సమ్మతితోనే జరుగుతుందని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. 2024 జూలైలో అక్కడ ఎలాంటి సర్వే నిర్వహించలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ భూమి ఎలా ఉందని ప్రాథమిక పరిశీలన మాత్రమే చేశారని తేల్చిచెప్పారు. హద్దులు అంగీకరించినట్లు టీ–జీఐఐసీ చేసిన ప్రకటనను ఖండిరచారు. ఇప్పటి వరకూ భూమి సరిహద్దులు గుర్తించలేదని అన్నారు. ఈ విషయంపై హెచ్‌సీయూకు సమాచారం ఇవ్వలేదని రిజిస్ట్రార్ తెలిపారు. భూమిని కేటాయించడంతో పాటు– పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడాలని మరోసారి కూడా ప్రభుత్వాన్నికోరతామని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ తెలిపారు. ఇటీ–వల పత్రికల్లో వచ్చిన టీ–జీఐఐసీ ప్రకటనను కూడా ఖండిరచారు.

## ఆ భూములతో హెచ్‌సిఎకు సంబంధం లేదు

అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవని, అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు– సంస్థకు ఈ భూమిని కేటాయించిందని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుందని, ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం తేల్చి చెప్పింది. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌ది కాదని తేల్చింది. ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు లేదని.. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదని తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి... పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రభుత్వం పేర్కొంది.

## జిహెచ్‌ఎంసిలో నిధుల కొరత

**మరోమారు ఎర్లీబర్డ్ స్కీమ్**

**హైదరాబాద్ :**

ఎర్లీబర్డ్ స్కీమ్‌తో మరోమారు గ్రేటర్ హైదరాబాద్ ముందుకు వచ్చింది. సోమవారంతో 90శాతం వడ్డీ రాయితీ పథకం ముగిసింది. దీంతో ఇప్పుడు నిధుల వేటలో ఉన్న జిహెచ్‌ఎంసి ఈ ప్రయత్నంలో ఉంది. 2025–26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్ను చెల్లింపుపై జీహెచ్‌ఎంసీ ఎర్లీబర్డ్ స్కీం ప్రవేశపెట్టింది. ఆస్తిపన్ను చెల్లింపు దారుల ప్రయోజనం కోసం ఎర్లీ బర్డ్ స్కీంను బల్దియా తీససుకుని వచ్చింది. గతంలోనూ ఇలాంటి ప్రయోగం చేసి మంచి ఫలితం రాబట్టింది. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ అధికారులు సోమవారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా ఆస్తి పన్ను ఏప్రిల్ 30వ తేదీ లోగా చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశం ఉంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎర్లీ బర్డ్ స్కీం అందుబాటులో ఉండనుంది. కేవలం 2025–26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నుకు మాత్రమే ఎర్లీ బర్డ్ స్కీం వర్తింస్తుందని తెలిపింది. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై ఎర్లీ బర్డ్ స్కీం వర్తించని విషయం తెలిసిందే. 2024–25 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్ను ఓటీఎస్ స్కీం ముగిసింది. ఆస్తి పన్ను వసూలుకు మరో ముందడుగుగా ఎర్లీ బర్డ్ స్కీంను జీహెచ్‌ఎంసీ ప్రవేశపెట్టింది. దీనిపై అధికారులు లక్ష్యాలను నిర్దేశించారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే



### స్థానిక సంస్థల బలోపేతం బిజెపికే సాధ్యం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్ :

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

## ఛత్తీస్‌గాడ్‌లోమరోమారు కాల్పులు

**రాయ్‌పూర్, నినాదం:**

సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. రిజర్వ్ గార్డ్ ఆధ్వర్యంలోని భద్రతా దళాల బృందం దంతెవాడ జిల్లాలో బీజాపూర్ సరిహద్దు గ్రామాలైన నెల్గోడ, అకేలి, బెల్నార్‌లోని భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో రేణుక అలియాస్ బాను అనే మహిళా మావోయిస్టు మృతి చెందారు. ఆమె రూ.25 లక్షల రివార్డు ఉన్న దండకారణ్య స్పెషల్ కమిటీకి చెందిన వారిగా భద్రతా దళాలు గుర్తించాయి. ఘటనాస్థలి నుంచి మహిళా మావోయిస్టు మృతదేహంతోపాటు ఇన్సాస్ రైఫిల్, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది యాంటీ–నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు మృతి చెందింది. మృతి చెందిన మావోయిస్టు వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్ చైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలని.. దండకారణ్య స్పెషల్ జోన్‌లో కమిటీ సభ్యురాలిగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె తలపై రూ.25లక్షలు ఉన్నట్లు– వెల్లడిరచారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీగా తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆమె ప్రముఖ నక్సలైట్ శాఖమూరి అప్పారవు భార్య రేణుకగా గుర్తించారు.

# భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా...?

హెచ్‌సీయూ భూములకు అమ్మకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని విమర్శించారు. ఈనెల గడవాలంటే హెచ్‌సీయూ భూములను అమ్మాలనే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రాబోయే తరాలకు గజం జాగ కూడా ఉంచే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని భూములను అమ్మేస్తారని వ్యాఖ్యలు చేశారు. భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించడం ఏంటి.. కేఏపాల్‌కు రాష్ట్రం ఇచ్చినా భూములమ్మి పాలిస్తారని అన్నారు. భూములమ్మి రాష్ట్రాన్ని పాలించే ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో వారిని చితకబాదారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీ అరాచకం అధికమన్నారు. వెంటనే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్‌సీయూ భూములను అమ్ముతుంటే విద్యా కమిషన్ చైర్మన్‌లు, మెంబర్‌లు ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వీరంతా కూడా హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నట్లే అని అన్నారు. భూములను ఎలా అమ్ముకుంటారని ప్రశ్నిస్తే ఇంతకు తెగిస్తారా అంటూ మండిపడ్డారు. దొంగల్లా రాత్రి పూట జేసీబీలతో చదును చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అధికారంతో హెచ్‌సీయూకు వెళ్తున్నారని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను అమ్మొద్దంటే విద్యార్థులను అడ్డుకుని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. విద్యార్థుల ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్య లతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.

### హెచ్‌సీయూ వర్సిటీ వద్ద భారీ బందోబస్తు

విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద సెక్యూరిటీ పెంచారు. యూనివర్శిటీ లోపల బయట భారీగా పోలీసుల మోహరించారు. వర్సిటీ భూములను చదును చేయడాన్ని ఆపాలంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలను బుల్డోజర్ లతో చదును చేసేందుకు యత్నించడంతో విద్యార్థి సంఘాలు, యూనివర్సిటీ సిబ్బంది భగ్గుమన్నాయి. యూనివర్సిటీ భూములను చదును చేయడాన్ని ఆపాలంటూ స్టూడెంట్స్ గళమెత్తారు. దీంతో నిన్న రాత్రి యూనివర్శిటీ పరిసరాలు రణ రంగంగా మారాయి. రాత్రి యూనివర్శిటీ వద్ద ఉద్రిక్తత నేపథ్యంలో పలువురు విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన విద్యార్థులను, విద్యార్థి నేతలను రాత్రి 10 తర్వాత విడుదల చేశారు. సోమవారం కూడా ఆందోళనలు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసులు అలెర్ట్ అయ్యారు. హెచ్‌సీయూ వద్ద పోలీసులు భద్రతను కొనసాగిస్తున్నారు. యూనివర్సిటీకి సంబంధించిన ప్రధాన ద్వారంతో పాటు సెంట్రల్ యూనివర్సిటీ లోపల కూడా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే యూనివర్సిటీకి సంబంధించిన భూములను ప్రభుత్వం వేలం వేసే ప్రయత్నం చేస్తోందంటూ వర్సిటీకి చెందిన విద్యార్థులు, సిబ్బంది పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. గత రాత్రి విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి.. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. నిన్నంతా వర్సిటీ లోపల, బయట రణరంగంగా మారింది. ఈ క్రమంలో సోమవారం కూడా ఉద్రిక్తతలు కొనసాగుతాయని భావించిన పోలీసులు.. ముందస్తు చర్యల్లో భాగంగా భారీ భద్రతను ఏర్పాటు చేశారు. వర్సిటీ లోపలకు వెళ్లే వారి వివరాలను అడిగి తెలుసుకుని.. యూనివర్సిటీకి సంబంధించిన విద్యార్థులు, సిబ్బందిని మాత్రమే లోపలకు పంపిస్తున్నారు.



# బుల్డోజర్ల దాడే ఇందిరమ్మ రాజ్యమా

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బీభత్సం



## పచ్చని అడవి ధ్వంసం



### విద్యార్థులపై లాఠీల దెబ్బలు, కేసులతో బెదిరింపులు



**హైదరాబాదు, మార్చి31(నినాదం) :** ఇందిరమ్మ రాజ్యం అంటే బుల్డోజర్లతో దాడి చేయడమేనని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి టీచింగ్ నాన్ టీచింగ్ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. గత కొద్దిరోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం వేసే ప్రక్రియను వేగవంతం చేసింది దీనికి నిరసనగా హైదరాబాద్ సెంట్రల్ సిటీ విద్యార్థులు వేలాదిగా తమ నిరసనను తెలిపేందుకు అనునిత్యం కృషి చేస్తున్నారు. గడచిన గత నాలుగు రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీస్ యంత్రాంగం విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తిస్తుంది. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్నాను విద్యార్థులను శారీరకంగా మానసికంగా ఇబ్బందుల గురిచేస్తూ సహనాన్ని కోల్పోయిన పోలీసులు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. ఒకవైపు విద్యార్థులు నిరసన తెలుపుతూ ఉంటే అసలు విద్యార్థులు నిరసన తెలుపకుండా వారు వచ్చే మార్గాల ప్రధాన గేట్లకు తాళాలు వేసి వేలాదిగా పోలీసులు కాపలా ఉన్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క విద్యార్థి బయటకు వచ్చిన మీ జీవితాలు నాశనం అవుతాయి కేసులు కోట్ల చుట్టూ తిరగాల్సి ఉంటుందని భయకాంతుల గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# రాజీవ్ యువ వికాసానికి సర్టిఫికెట్ల గండం!

- కార్యాలయాలకు సెలవులు, సర్వర్ మొరాయింపు
- సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న యువత
- గడువు పొడిగించాలని నిరుద్యోగుల విజ్ఞప్తి



**కోదాడ (నినాదం):** రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం యువత కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.ఒకవైపు వరుస సెలవులు, మరోవైపు సర్వర్ డౌన్ కావడంతో ధ్రువీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగు తోంది. దీంతో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేయాలనుకుంటున్న యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఏప్రిల్ 5 వరకు గడువు విధించింది. నిర్ణీత గడువులో గా యువత ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.స్వయం ఉపాధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్ర భుత్వం ఈ రుణాలను అందిస్తోంది.ఈ రుణాల ప్రకటన పట్ల యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి మండలంలో పెద్ద సంఖ్యలో యూనిట్లు వస్తాయని ఆశిస్తున్న యువత భారీగా దరఖాస్తులు చేస్తున్నారు. యువకులే కాకుండా ఉపాధి లేని మధ్య వయస్కులు కూడా రుణాలు పొంది ఉపాధి పొందడానికి దరఖాస్తు చేసుకుంటున్నా రు. అయితే, ఈ పథకానికి దరఖాస్తుతో పాటు కులం, ఆదాయం, విద్యార్హత సర్టిఫికెట్లనుతప్పనిసరిగా జతచేయాల్సి ఉంది. ఆదాయ ధ్రువీకరణ పత్రం ఆరు నెలల లోపు జారీ చేసినదై ఉండాలి. మండల రెవెన్యూ అధికారులు జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మాత్రమే చెల్లుబాటు అవుతాయి. ప్రభుత్వం ప్రకటన వెలువడిన వెంటనే యువత మీసేవ కేంద్రాలు, మండల రెవెన్యూ అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మీసేవ కేంద్రాలలో ఒక్కో సర్టిఫికెట్కు రూ.60 నుంచి రూ.100 వరకు వసూలు చేస్తు న్నారు. ఆ తర్వాత వాటిని రెవెన్యూ అధికారులతో ధృవీకరించుకోవాల్సి ఉంటుంది. గతంలో పొందిన సర్టిఫికెట్ల నకలు ప్రతులను జత చేస్తే, త్వరగా సర్టిఫికెట్లు వచ్చే అవకాశం ఉంది. కుల ధ్రువీకరణ పత్రం లేకపోతే, రెవెన్యూ అధికారులు విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారు.

**నాలుగు రోజులుగా నిలిచిన సర్వర్లు...**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల్లో సర్వర్ సమస్యలు తలెత్తాయి. దీంతో మీసేవలో దరఖాస్తు చేసుకున్న యువత యొక్క దరఖాస్తులను పరిశీలించదానికి. రెవెన్యూ కార్యాలయాల్లో ఆన్లైన్ వెబ్సైట్ పనిచేయడం లేదు. రాష్ట్రమంతటా సర్వర్ మొరాయిస్తుండటంతో ఎక్కడా ఒక్క సర్టిఫికెట్ కూడా జారీ కాలేదు. కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది. యువత రోజంతా కార్యాలయాల వద్ద వేచి ఉంటున్నా, తహసీల్దార్లను అడిగినా తాము ఏమీ చేయలేమని సమాధానం వస్తోంది.సర్వర్ ఎప్పుడు పనిచేస్తే అప్పుడే సర్టిఫికెట్లను పరిశీలిస్తామని అధికారులు చెబుతున్నారు. సర్వర్ పనిచేయకపోవడం వల్ల రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకో లేకపోతున్నామని యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉగాది, రంజాన్ పండుగల కారణంగా రెండు రోజుల పాటు తహసీల్దార్ కార్యాలయాలు మూతపడ్డాయి. మంగళవారం కూడా కార్యాలయాలకు సెలవు ఉంది. తర్వాతైనా సర్వర్ పనిచేస్తుందో లేదో, అప్పటిలోగా సర్టిఫికెట్లు వస్తాయో లేదో అని యువత ఆందోళన చెందుతున్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువును మరికొంత కాలం పొడిగించాలని, లేదా పాత సర్టిఫికెట్లను ఆన్లైన్లో నమోదు చే సుకోవడానికి అవకాశం ఇవ్వాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

**గడువు పొడిగించాలి...**

**సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, బద్దం కృష్ణారెడ్డి**



ఏప్రిల్ 5 చివరి గడువు ఉన్నందున వరుస సెలవులు రావడంతో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి కుల ఆదాయ, ధృవపత్రాలు తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో సర్వర్ సమస్య వల్ల కుల ఆదాయ ధృవపత్రాలు రాక యువకులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచాలని కోరారు.

# రేవంత్ రెడ్డి సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మేడేమిటి.?

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్రానికే తలమానికం
- మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,మార్చి31,(నినాదం న్యూస్):** రేవంత్ ప్రభుత్వం హెచ్ సీ యు భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ప్రయత్నం చేస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. దీన్ని అక్కడి విద్యార్థులు అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. హైదరాబాద్ లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్ గా మారుతుంది. రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారు తెలియడం లేదు అన్నారు. 15 నెలలుగా ప్రతి నిర్ణయం ప్రజా కంటకం, ప్రజా వ్యతిరేకమైనదే. తిరోగమన చర్యలు. విద్యార్థుల మీద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.. వారికి సంఘీభావం తెలుపుతున్నాం.. అవసరమైతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతాం అని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విశ్వవిద్యాలయం భూములు అమ్మకూడదని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్రానికే తలమానికం. కొన్ని వేలమంది నిష్ణాతులను తీర్చిదిద్దిందని అన్నారు. హైదరాబాద్ లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్ గా మారుతుందని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు.



## నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



**కోదాడ/అనంతగిరి, మార్చి 31(నినాదం న్యూస్)** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు గాదే వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదివారం హుజూర్నగర్ లోని మఠంపల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించనట్లుగా ఆయన తెలిపారు. కావున రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బ్రహ్మోత్సవాల ప్రచార రథాలను ప్రారంభించిన ఈవో



**జమ్మికుంట, మార్చి 31 (నినాదం న్యూస్)** అపర భద్రాద్రిగా పేరు పొందిన శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల ప్రచార రథాలను సోమవారం జెండా ఊపి ప్రారంభించిన ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఏప్రిల్ 4 నుండి 16వ తేదీ వరకు జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రజలకు సమాచారం తెలిపే విధంగా ఆటోల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించడానికి ఏర్పాట్లు చేసామని ఆయన తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఈవో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మోహన్ మల్లారెడ్డి సురేందర్ రమేష్ ప్రవీణ్ మాజీ డైరెక్టర్ కొడాలి కుమారస్వామి కాశీనాథం ఎల్లయ్య శ్రీధర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు కేసీఆర్ రంజాన్ శుభాకాంక్షలు

**హైదరాబాదు, మార్చి31(నినాదం) :** బీఆర్ఎస్ అధినేత కేసీఆం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గంగాజమున తెహజీబ్కు తెలంగాణ నిలయమన్నారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీల అభివృద్ధికి విశేష కృషి చేశామని తెలిపారు. మత సామరస్యం, లౌకికవాద పాలనతోనే శాంతిభద్రతలు నెలకొంటాయని చెప్పారు. అభివృద్ధికి సామాజిక ప్రశాంతత కీలకమని వెల్లడిరచారు. బీఆర్ఎస్ విధానాలను కొనసాగిస్తే మరింత ప్రగతి సాధ్యమని తెలిపారు.

# అంతిమ కష్టాలు

- వైకుంఠ దామాల్లో కొరవడిన సౌకర్యాలు • కరువైన నిర్వహణ
- బూడిద పాలు అవుతున్న ప్రజాధనం • పట్టించుకోని అధికారగణం
- సామాన్య ప్రజలకు తప్పని ఇక్కట్లు



**కోదాడ, నినాదం:** ఆకరి మజ్జిలిలో అంతిమ కష్టాలు తీర్చాలనే మహోన్నత లక్ష్యంతో నిర్మించిన వైకుంఠ దామాల్లో నిర్వహణ లోపం లోపబూయిష్టంగా మారింది.లక్షలు రూపాయలు ప్రజాధనంతో ఉపాధి హామీ పథకంలో స్మశాన వాటికల నిర్మాణానికి గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన వైకుంఠదామాలు కనీస సౌకర్యాలు కరువై అనేక గ్రామాల్లో నిరూపయోగంగా మారుతున్నాయి.ఒక్కొక్క స్మశాన వాటిక నిర్వహణకు రూ.12.10లక్షల నిధులను వెచ్చించింది.సూర్యాపేట జిల్లాలో 376, నల్గొండ జిల్లాలో 753,యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 108, వైకుంఠ దామాలు నిర్మించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు గాను సూర్యాపేట జిల్లాలో 47.37 కోట్లు,నల్గొండ జిల్లాలో 94.87 కోట్ల,యాదాద్రి భువనగిరి జిల్లాలో 13.60కోట్లు,నిధులను ఉపాధి హామీ నిధుల నుంచి కేటాయించారు.వీటిని జిల్లా కంప్యూటర్ సెంటర్ నుంచి పరిపాలన అనుమతులు ఇవ్వగా పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు పపనిచేశారు. అలాగే మండల కంప్యూటర్ సెంటర్ నుంచి యాదాద్రి జిల్లాలో 90, సూర్యాపేట 99, నల్గొండ జిల్లాలో 91 చొప్పున స్మశాన వాటికలను నిర్మించారు.ఇందుకు గాను యాదాద్రి జిల్లాలో 9.97కోట్లు, సూర్యాపేట జిల్లాలో 11.26 కోట్లు, నల్గొండ జిల్లాలో 10.32 కోట్ల నిధులను వైకుంఠధామాల నిర్మాణాలకు కేటాయించారు. వీటి పర్యవేక్షణ మండల స్థాయిలోని ఉపాధి హామీ పథకం సిబ్బంది పర్యవేక్షణ చేశారు. ఆకరి మజిలిలో అంతిమ కష్టాలు తీర్చాలనే మహోన్నత లక్ష్యంతో ప్రతి గ్రామపంచాయతీలో ఒకటి చొప్పున క్రిమిటోరియా నిర్మాణాలను పూర్తి చేశారు. ఈ వైకుంఠ ధామాల్లో మౌళిక సదుపాయాలు కల్పనలో భాగం నీటిసౌకర్యం, వసతి, విద్యుత్ కల్పించాల్సి ఉంది.అనేక స్మశాన వాటికల్లో విద్యుత్సాకర్యం, కనిసం నీటి వసతి లేకపోవడంతో గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీళ్ళు తెప్పించుకుని స్నానాలు చేస్తున్న ఘటనలు కోకొళ్ళలు ఉన్నాయి.సూర్యాపేట జిల్లాలోని అనంతగిరి మండలం లోని పలు గ్రామాలలోని వైకుంఠధామంలో కనీసం మౌలిక వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కొన్నిచోట్ల వైకుంఠధామలలో నీటి కోసం ఏర్పాటుచేసిన బోర్లకు సంబంధించిన మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి.అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల ద్వారా ప్రజల సౌకర్యార్థం బోర్ వేయించి మోటర్ ఫిట్ చేశారు.కొన్ని రోజులు పాటు గడిచిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు మోటార్ను దొంగతనం చేశారు.మోటార్ దొంగతన విషయమై సంబంధిత కార్యదర్శి పోలీస్ స్టేషన్లో తో పాటు జిల్లా అధికారులకు సైతం ఫిర్యాదు చేశారు.అయినప్పటికీ నేటి వరకు ఆ మోటర్ ఆచూకీ లభించలేదు.దీంతో ఇటీవల గ్రామంలో చనిపోయిన వారి అంత్యక్రియల సమయంలో ప్రజలు చాలా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి.గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ ద్వారా కొంతమేర ప్రజలకు నీటిని అందుబాటులోకి తెచ్చిన అది కూడా తాత్కాలికంగా మాత్రమే పని చేస్తుంది.అంతేకాకుండా వైకుంఠధామంలో స్నానపు గదులకు ఏర్పాటుచేసిన తలుపులను కూడా దొంగలించారు. కిటికీ అద్దాలను సైతం పగలగొట్టారు.ప్రజలకు సంక్షేమం దృష్ట్యా ఏర్పాటు చేసిన వైకుంఠధామంలో కొంతమంది ఆకతాయిలు చేస్తున్నటువంటి పనుల వల్ల విలువైన వస్తువులను సైతం కోల్పోవాల్సి వస్తుందిని అధికారులు సైతం పేర్కొంటున్నారు. ప్రజలలో కూడా అవగాహన ఉండాలని ఇలా వస్తువులను పగలగొట్టడంతో పాటు, దొంగతనాలకు పాల్పడడం కూడా సరైనదే కాదంటూ అధికారులు సైతం అసహన వ్యక్తం చేస్తున్నారు.అన్ని సౌకర్యాలతో ఏర్పాటుచేసిన వైకుంఠధామం నీటి వసతి, మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలకు వినియోగం లేకుండా పోతుంది.ఇలా ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి నెలకొంది. లక్షల రూపాయలు వెచ్చించిన మౌలిక వసతులు లేకపోవడంతో వైకుంఠ ధామాలు ప్రజలకు అంతిమ కష్టాలన్నీ మిగులుస్తున్నాయి.



# ఘనంగా రంజాన్ వేడుకలు

## ఈద్-ఉల్-ఫితర్ పండుగ నమాజ్ కు వేలాదిగా హాజరైన ముస్లింలు

### - సాలెహ్ నగర్ ఈద్గాలో పెద్ద ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఈదుల్ ఫితర్ సందేశం



**కరీంనగర్, మార్చి 31(నినాదం న్యూస్)** జీవన గమనాన్ని నేర్పేదే రంజాన్ మాసం అని, మానవీయ విలువలకు తిలోదాకాలిచ్చిన వారికి, రమజాన్ మాసంలో గడిపే జీవన విధానం చక్కటి ఉదాహరణ అని కరీంనగర్ ఈద్గా పెద్ద గురువు, ప్రముఖ ఇస్లామీయ ధార్మిక పండితుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. సోమవారం నగరంలోని రేకుర్తి సాలెహ్ నగర్ ఈద్గాలో ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి ముఫ్తి ఘియాస్ మొహియొద్దీన్ ఈద్-ఉల్-ఫితర్ సందేశాన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని దేశాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కంకర బద్ధులై కృషి చేయాలని కోరారు. మతతత్వ శక్తులతో దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు ధర్మం రాజకీయం వేరు కాదని ప్రతి ఒక్కటి ధర్మంతో ముడిపడి ఉందని గుర్తు చేశారు ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్యం అని కానీ ఇక్కడ ఒక వర్గం వారికి పెద్దపీట వేస్తూ మైనారిటీలను అణగదొక్కే కుట్రలు చేస్తున్నారని న్యాయస్థానాలను సైతం లెక్కచేయకుండా పాలకుల వ్యవహార శైలి ఉందని, ఇది ప్రజాస్వామ్యం వ్యవస్థకు మాయని మచ్చగా మిగిలిపోతుందని అభివర్ణించారు. భారతదేశం సకల కులాల మతాల ఆచార వ్యవహార సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని ప్రపంచంలో ఆదర్శవంతమైనటువంటి ఈ దేశాన్ని ఇక్కడి ప్రజాస్వామ్య వ్యవస్థను అనగదొక్కేందుకు కేవలం ఒక వర్గం యొక్క ఓట్లు పొందడం కోసం కులాల వారిగా మతాలవారీగా ప్రాంతాలవారీగా విభజించి పాలించు అనే సిద్ధాంతం ద్వారా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు ఎటువంటి కుహానా వాదులకు ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చెప్పాలని సెక్యులర్ వాదులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ముస్లింలు జరుపుకునే 'ఈద్'కి రంజాన్ మాసంతో సంబంధం ఉండటం వల్ల ఈ పండుగ అదే పేరుతో ప్రసిద్ధికెక్కింది. నిజానికి రమజాన్ అన్నది సంవత్సరంలోని పన్నెండు నెలల్లో తొమ్మిదవ నెల పేరు. దీనికింతటి ప్రత్యేకత రావడానికి కొన్ని కారణాలున్నాయి. సర్వ మానవాళికి మార్గదర్శక గ్రంథమైన పవిత్ర ఖురాన్ రమజాన్ మాసంలోనే అవతరించింది. మానవజాతికి జ్ఞాన కాంతిని ప్రసాదించే దివ్యజ్యోతి రమజాన్ మాసంలో అవతరించిన కారణంగానే ఈ మాసానికి ఇంతటి గౌరవం, ఘనత, పవిత్రత ప్రాప్తమయ్యాయి. మానవుల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి అద్భుతంగా ఉపకరించే 'రోజా' అనే ఉపవాస వ్రతాన్ని కూడా దైవం ఈ నెలలోనే విధిగా చేశాడు.దేవుని మన్నింపు లభించే మహత్తర శుభదినం ఈద్.

తప్పులు, పొరపాట్లకు క్షమాపణ కోరుకునే రోజు ఈద్. జరిగిన తప్పుల పట్ల సిగ్గుపడుతూ, ఇకముందు తప్పులు చేయం అని, దైవమార్గంపై స్థిరంగా ఉంటామని సంకల్పం చెప్పుకునే రోజు ఈద్. కనుక దేహంలో ప్రాణం ఉండగానే దైవం ఇచ్చిన సదవకాశాన్ని వినియోగించుకొని సన్మార్గం వైపు మరలాలి. ఒక విషయం సత్యమని తెలిసినా దానికనుగుణంగా తమ జీవితాలను మలచుకోడానికి చాలామంది ముందుకు రారన్నారు.కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈద్గాల వద్ద ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపి ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు.



కరీంనగర్ సాలేం నగర్ ఈద్గాలో ముస్లింల ప్రార్థన



## చర్చల ఎజెండాను ప్రజలే నిర్ణయించాలి !

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చట్టసభల్లో చర్చకు రావడం లేదు. అసెంబ్లీ కావచ్చు, పార్లమెంట్ కావచ్చు రాజకీయనాయకులు తమ ఎజెండా మేరకు ముందకు సాగుతున్నారు. అందువల్ల ప్రజలే ముందుకు వచ్చి ప్రధాన సమస్యలపై రచ్చబండలో చర్చించాలి. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలి. ప్రధానాంగా సాగు, తాగునీరు, రోడ్లు, కమ్యూనికేషన్, విద్యుత్, వైద్యం, విద్య, పన్నులు. నిత్యావసర ధరలపై చర్చచేయాలి. దరల పెరుగుదల, నివారణ చర్యలపై చర్చించి వాటిని తమ ప్రజాప్రతినిధులకు నివేదికల రూపంలో అందించాలి. చట్టసభల్లో ఈ సమస్యలు చర్చించాలని కోరాలి. ఎజెండాను ప్రజలే నిర్ణయించడం ద్వారా కొత్త రాజకీయాలకు తెలేపాలి. లేకుంటే చట్టసభల్లో సమస్యలు చర్చించరు. అందుకు అనుగుణంగా చట్టాలు రూపొందించడం జరగడం లేదు. ఎన్నికయ్యే సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే హామీ ఇచ్చారు గనక వాటిపై నిలదీయాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీయాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకకక ఎంపికి కూడా సరిగా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడుసార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందు కు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఆసక్తిని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండిరచిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగడంలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్దం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగుతున్నా.. కందులకు ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండిరచాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్దం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఇలాటి అత్యవసర సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. కేవలం ఎన్నికల కోసం పథకాలు చేపట్టడం, ఓటు బ్యాంక్‌ను సృష్టించడం వంటివాటి పైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. పంటలు పండిరచిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళనలు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. మొన్నటికి మొన్న ఎపిలో మిర్చి ధరల కోసం రైతులు ఆందోళనకు దిగారు. తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడిరది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ప్రజలు పార్లమెంట్ చర్చలపై ఎంపిలను నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు.

# ఖచ్చితంగా మద్దతు ధరల అమలు

### మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతం

## రైతులను ఆదుకునేలా సహకార వ్యవస్థ



సహకార వ్యవస్థ రానురాను పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. ఎపిలో సహకార బ్యాంకులను గత ప్రభుత్వం దివాళా తీయించింది. అక్రమంగా డబ్బులను కొల్లగొట్టారు. ఇందులో దగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకార రంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకారరంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పని చేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టిబొమ్మలుగా నిలిచాయి. సహకారరంగంపై నేతలు ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు.తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా సహకారపదవులు అనుభవించిన నేతలు ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సహకార సంఘాలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. రైతువిధానాలు రూపొందించడంలో ఇది పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధలు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించుకుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవసాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రైతుబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భరోసా కలిగించాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చింతంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు. అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండిరచిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీ మారకం సంపాదించుకోగలుగుతాం. ఆలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుభరోసా, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఏ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహవినియోగదారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. రైతును రాజు చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు తీసుకొచ్చిన పథకాలు సత్ఫలితాలు ఇవ్వాలి.



# అటు ఆకలి కేకలు.. ఇటు ఆహారం వృధా!?

**మానవ మనుగడకు శక్తి,సంపద కావాలి అందుకే కోటి విద్యలు కూటి కోసమే అంటారు. తిండి కలుగుతె కండ కలదోయి కండగలవాడే మనిషోయి అన్నారు గురుజాడా.ఆధునిక కాలంలో సమాజం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ, ప్రపంచ(దేశ)వ్యాప్తంగా పట్టెడు అన్నం కోసం ఆకలి కేకలు ఒకవైపు- సంపద కేంద్రీకృతంతో ఇంకోవైపు మానవ అసమ సమాజ పరిస్థితులను పరిశీలిద్దాం..**

ఆకలికి కులం,మతం,దేశమంటూ కూడా ఉండదు. అంతేకాదు తినే ఆహార పదార్థాలను వ్యర్థం చేయడంలో కూడా ఇవేవీ అడ్డు రాలేదంటున్నది ఐక్యరాజ్యసమితి నివేదిక. ప్రపంచంలో 78 కోట్ల మంది ప్రజలు ఆకలితో అల్లాడుతుంటే ఆహార పదార్థాలలో ఐదో వంతు డ్రైనేజీలోకి పోతున్నాయి. ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన ఫుడ్ వేస్ట్ ఇండెక్స్ రిపోర్ట్ 2024 లో ఈ విషయాలు ప్రస్తావించింది. ప్రపంచంలో పారబోస్తున్న ఆహార పదార్థాలు1.05 మిలియన్ టన్నులు. ఇది మొత్తం ఆహార పదార్థాలలో 19శాతం. ఇంత ఆహార వ్యర్థం ఎక్కడి నుంచి అవుతున్నది అని ప్రశ్నించుకుంటే, ప్రధానంగా కుటుంబాలలోని వంటిళ్ళు కారణంగా చెప్తున్నది ఈ నివేదిక. స్టార్ హోటల్స్, రెస్టారెంట్లది తర్వాత స్థానం అంటున్నది.ఆహార పదార్థాలు వ్యర్థం చేయడంలో గ్రామీణ,పట్టణ ప్రాంతాల మధ్య కూడా తేడా ఉన్నది. గ్రామీణ ప్రాంతాలలో తక్కువగాను, పట్టణ ప్రాంతాలలో ఎక్కువగాను ఈ వ్యర్థం జరుగుతున్నది. అంతేగాక ఆహార పదార్థాల రవాణాలో కూడా 13శాతం ఉపయోగపడకుండా పోతున్నది. ఇక భారతదేశాన్ని దృష్టిలో పెట్టుకుంటే మన దేశానిది రెండో స్థానం. 78 లక్షల టన్నుల ఆహార పదార్థాలు దేశంలో వ్యర్థంగా పోతున్నాయి. ప్రతి ఏటా తలసరి 55 కిలోల ఆహారం వృధా అవుతున్నది. ఈ వృధా దేశంలోనే ప్రజలందరి కడుపు నిండిన తర్వాత పరిస్థితి కాదు.దాదాపు 20 కోట్ల మంది ఆహారం లభించక పస్తులతో రోజులు వెల్లదీస్తున్నారు. ఆ నివేదిక ఇండియాను, చైనాను ఈ విషయంలో వేలెత్తి చూపిందో కానీ, అమెరికాలో ఈ దేశాల కంటే ఎక్కువగా ఏడాదికి తలసరి 73 కిలోల ఆహారం పరబోస్తున్నారు. ఆహారం ఎందువల్ల వ్యర్థం అవుతున్నదో కూడా ఈ వేదిక పరిశీలనగా చెప్పింది. అవసరానికి మించి వండడం, రిఫ్రిజిరేటర్ లాంటి ఆహారం నిలువచేసే సదుపాయాలు లేకపోవడం వంటి వాటిని నివేదికలో పేర్కొంది. ఇటువంటి వ్యర్థాలను తగ్గించడానికి జీరో హంగార్ ఇండెక్స్, రిటైల్ వినియోగదారుల స్థాయిలో ఈ వ్యర్థాన్ని తగ్గించే ఎస్ డీ జీ 12.3 వంటి కార్యక్రమాలను యూఎన్ఓ తీసుకుంటున్నది.అంతే కాదు పంట పొలం నుంచి విపణికి చేరేలోపే దేశంలో ఆహార పదార్థాలు భారీగా మట్టిపాలవుతున్నాయి. ఆహార వృధా వల్ల ఇండియా ఏడాదికి రూ. లక్షల కోట్ల దాకా నష్టపోతుంది..అటు పేద(అభాగ్యు)ల ఆకలి కేకలు దౌర్భాగ్యం వెంటాడుతుంటే!.ఇటు మానవ నిర్లక్ష్యంతో ఆహార వృధా కొనసాగుతోంది.దీన్ని కట్టడి చేయాల్సిన అవసరం ముమ్మాటికి మన పైనే ఉంది. మరోవైపు..

***సంపద సంపన్న(కుబేరు)ల చేతిలో కేంద్రీకృతం అయిపోతుందో పరిశీలిద్దాం**

2024లో నైట్ ఫ్రాంక్ అంతర్జాతీయ స్థిరాస్తి కన్సల్టెంట్ సంస్థ నివేదిక మేరకు, 2023లో అధిక సంపద కలిగిన కుబేరులు, కోటీశ్వరులు సంఖ్య (హెన్ డబ్ల్యు ఐ) 80,686 మంది ఉంటే 2024 లో ఈ సంఖ్య 85,698కు చేరింది. 2028 నాటికి ఈ సంఖ్య 93,7503 చేరొచ్చని అంచనా వేసింది. అధిక సంపద కలిగిన వ్యక్తుల సంఖ్యాపరంగా భారత్85,698తో నాలుగో స్థానంలో ఉండగా, అమెరికా 9,05, 413 మంది, చైనా 4,71,634 మందితో,జపాన్ 1,22,119మందితో మూడు స్థానాల్లో ఉన్నాయి. భారత్ 85.698 మందితో నాలుగో, జర్మనీ 69.796మందితో ఐదో స్థానం,కెనడా 64,982 మందితో ఆరోస్థానం,బ్రిటన్ 55,667తో ఏడో స్థానంలో,ఫ్రాన్సు51,254తోఎనిమిదో స్థానంలో, ఆస్ట్రేలియా 42,789తో తొమ్మిదో స్థానంలో, హాంకాంగ్42.715మందితో పదో స్థానంలో ఉన్నాయి. ప్రపంచ వాటాగా గుర్తించింది. 10 మిలియన్ డాలర్ల (రూ 87 కోట్లకు) మించి ఆస్తులు కలిగి ఉన్న వారిని అధిక సంపద కలిగిన వ్యక్తులు, కోటీశ్వరులుగా నివేదిక పరిగణించింది.భారత్లోనూ కుబేరుల బిలియనీర్ కనీసం రూ, 8700 కోట్ల సంపద కలిగి ఉన్న వ్యక్తులు సంఖ్య కూడా గత ఏడాది పెరిగింది. ప్రస్తుతం 191 మంది కుబేర్లకు భారత్ నివాసంగా ఉంది. గత ఏడాది 26 మంది ఈ జాబితాలో చేరారు. 2019లో ఏడుగురే జత చేరారు. దేశంలోని కుబేరులందరి మొత్తం సంపద 950 బిలియన్ డాలర్లు. సుమారు రూ82.65 లక్షల కోట్లు గా ఉండొచ్చని నివేదిక అంచనా వేసింది. అంతేకాదు భారత్లో అధిక సంపద కలిగిన వ్యక్తుల సంఖ్య అన్యూహంగా పెరగడానికి దోహదం చేస్తుందని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. అలాగే 2024లో ప్రపంచవ్యాప్తంగా కోటీశ్వరుల సంఖ్య 4.4 శాతం పెరిగి, 23 లక్షలకు చేరింది. ప్రపంచవ్యాప్త కోటీశ్వరుల్లో దాదాపు 40 శాతం మంది అమెరికాలోనే ఉన్నారు. చైనాలో 20 శాతం మంది, జపాన్ లో ఐదు శాతం మంది ఉన్నారు.ఇలా ప్రపంచంలో మరియు మన దేశంలో సామాజిక, ఆర్థిక,అసమానతలతో ఆకలి కేకలు మరోవైపు సంపన్నుల కుబేరుల సంఖ్య పెరుగుతూ సంపద కేంద్రీకృత మవవుతున్న తీరుతో ఆరుగ్మతను కట్టడి చేయలేని పాలకుల విధానాలతో పేదరికంలో అభాగ్యుల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయి. ఈ ఆర్థిక అసమానతలు, ఆకలికేకలు పెరిగిపోతున్నాయి. జరిగిన ఇన్నాళ్ల నిర్లక్ష్యాన్ని ఐక్యరాజ్య సమితి సువృద్భావ వాతావరణాన్ని ఏర్పరిచి నివారించడానికి వెంటనే అంతర్జాతీయ స్థాయిలో పరిష్కారానికి పూనుకోవాలి. భారత దేశం కూడా ఏ అధ్యయనం, ఏ నివేదిక సూచీలు చూసిన అన్నింటిలో అధోపాతాళానికి చేరిపోవడం చూస్తుంటే!. స్వతంత్ర భారతం ఆర్థిక ,సామాజిక రాజకీయ ,సమానత్వంను సాధించగలదా అనేది ప్రశ్నగానే మిగులుతోంది. ప్రస్తుత పరిస్థితుల తీవ్రత దృష్ట్యా దేశీయ, అంతర్జాతీయ స్థాయి పాలకులు విధానాలు మార్చుకొని సంపదను ఆకలి కేకలు లేని సమ సమాజ స్థాపనకు పూనుకోవాలి.

**మేకిరి దామోదర్**
**సోషల్ అనలిస్ట్,**
**వరంగల్ ఫోన్:9573666650**

## జీవకోటిని కాపాడుకోవాలి !

మనిషితో పాటు కోటానుకోట్ల జీవరాశి ఈభూమ్మీద నివసిస్తోంది. ఇది ప్రకృతి ధర్మం. మనతో పాటు ఇవ మనుగడ సాగిస్తేనే మనకు కూడా జీవిక సాధ్యం. ఈ ప్రపంచంలో అనంత ప్రాణకోటి ఉంది. మనిషి తను బతుకుతూ.. తన పరిసరాలను బతికించుకోవాలి. తోటి జీవకోటిని కాపాడుకోవాలి. లేకుంటే మనమనుగడ కూడా ప్రశ్నార్థకం కాగలదు. జీవకోటిలో తెలివితేటలున్న మనిషి మాత్రం అనుకున్నదే తడవుగా ఫలితం వెంటనే కనబడాలని చూస్తాడు.పశుపక్ష్యాదులు, ఎడారుల్లో సంచరించే జీవులు, ఉభయచరాలు ఎంతో ఓర్పు, సహనంతో కాలం వెళ్ళ బుచ్చుతాయి. మున్ముందు కాలం అనుకూలంగా ఉంటుందన్న ఆశతో ప్రతికూల పరిస్థితుల్ని తట్టుకొని జీవిస్తాయి. ఒక పేదవాడు తన ఇంటిముందు ఓ మొక్క నాటాడు. కొన్ని రోజులకు అది పెరిగి పెద్దదయింది. అది పండ్లు ఇచ్చి ఆకలి తీర్చుతుందని ఆశపడ్డాడు. చాలా రోజులు ఎదురు చూశాడు. కాని, అలా జరగలేదు. తగినంత ఆహారం అందక శరీరంతో పాటు మనసూ బలహీనపడిరది. ఫలితంగా, అతడి నిరీక్షణ– కాలాన్ని మరింత పొడిగించిన భావన కలగజేసింది. విసుగు తెప్పించింది. కోరిక నెరవేరలేదని అతడిలో కోపాగ్ని రగిలింది. విచక్షణా జ్ఞానం కోల్పోయాడు. పూత, కాత రెండూ లేని చెట్టు ఎందుకని దాన్ని నరికివేశాడు. మరుసటి రోజు తెల్లవారి లేచి చూస్తే పడిపోయిన చెట్టుకు ఒక పువ్వు పూసి ఉంది. ఆ సన్నివేశం చూశాక అతడిలో దుఃఖం పొంగుకొచ్చింది. ఆ చెట్టును పట్టుకుని విలపించాడు. తొందరపడ్డానని బాధపడ్డాడు. జీవితం ఇలాగే అనూహ్య తీర్పునిస్తుంది. కారణం, అది నిత్య నూతనం. అందువల్లే 'ఫలితం పని చేసేవాడి చేతిలో లేదు. అది కాలపురుషుడి నిర్ణయం' అని గీత చెబుతుంది. కాలనికి అనుగుణంగా మనం కూడా ముందుకు సాగాలి. అప్పుడే ఫలితం వస్తుంది.



## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు**

నిజామాబాద్ :

రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి.అన్ని జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి, 4 డిగ్రీలు అదనంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ఏడాది పగటి ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు చేరుకొనే అవకాశం ఉంటుందని తెలిపింది. ఎండవేడిమికి మధ్యాహ్నం ఇండ్ల నుంచి బయటకు వెళ్లేందుకు జనాలు జంకుతున్నారు. ఉదయం 7గంటల నుంచే ఎండ చురుకుమంటోంది. 11 గంటలు దాటితే ఇంట్లో నుంచి బయటకు వెళ్లే పరిస్థితిలేదు. మధ్యాహ్నం మూడు గంటలవరకు రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఇంట్లో ఉన్నా తీవ్ర ఉక్కపోతతో జనం ఉక్కిరి బిక్కిరవుతున్నారు. పగటి ఉష్ణోగ్రత పదిరోజులు గా 39నుంచి 40డిగ్రీలమధ్య నమోదుకావడంతో నిప్పుల కొలిమిగా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతలపానియాల వైపు మొగ్గు చూపుతున్నారు.

## మూడోసారి అధ్యక్షుడినయ్యాయే ఛాన్స్

**జోక్ కాదు..నిజమే చెబుతున్నాను అమెరికా అధ్యక్షుడు ట్రంపం సంచలన వ్యాఖ్య**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. తన పాలన ఎలా ఉంటుందో మరోసారి అందరికీ రుచిచూపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి కూడా అమెరికా అధ్యక్షుడు కావాలనుకుంటున్నారు. తాను మూడోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి మార్గాలున్నాయని ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ విషయంలో తాను జోక్ చేయడం లేదని వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూలో భాగంగా మరోమారు అధ్యక్షుడు కావాలనుకుంటు–న్నారా..? అందుకు ఏమైనా వ్యూహాలున్నాయా..? అన్న ప్రశ్న ట్రంప్‌కు ఎదురైంది. ఇందుకు ఆయన సమాధానమిస్తూ.. 'రాజ్యాంగం అనుమతించకపోయినా.. మూడోసారి అధ్యక్షుడు కావడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఈ విషయంలో నేను జోక్ చేయడం లేదు. నన్ను మూడోసారి కూడా అధ్యక్షుడిగా చూడాలని చాలామంది కోరుకుంటున్నారు. అయితే, దాని గురించి ఇప్పుడే మాట్లాడటం తొందరపాటే అవుతుంది. ఆ విషయం మీకు కూడా తెలుసని ట్రంప్ పేర్కొన్నారు.

నిజానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తీ రెండుసార్లకు మించి అధ్యక్ష పదవిని అధిష్ఠించడానికి వీల్లేదు. ట్రంప్ మూడోసారి అధ్యక్షుడు కావాలంటే 22వ రాజ్యాంగ సవరణను మార్చాల్సి ఉంటుంది. దానికి అమెరికా కాంగ్రెస్‌తోపాటు– రాష్ట్రాల ఆమోదం పొందాల్సి ఉంటుంది. అది చాలా కష్టమైన పని. అమెరికా చరిత్రలో ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ ఒక్కరే నాలుగుసార్లు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఇటు–వంటిది జరగకుండా నివారించడానికి 1951లో 22వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. అయితే, ట్రంప్ మాత్రం మూడోసారి, వీలైతే నాలుగోసారి కూడా అమెరికాను ఏలాలని కలలు కంటున్నారు. మూడోసారి అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించడంపై ఆయన ఇప్పటికే పలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి రెండుసార్లకు మించి దేశాధ్యక్ష పదవి చేపట్టేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలంటూ పాలక రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ (పార్లమెంటు–) సభ్యుడు యాండీ ఓగిల్స్ దిగువ సభలో ఇటీవలే సంయుక్త తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇది ఆమోదం పొందితే డొనాల్డ్ ట్రంప్ మూడుసార్లు అధ్యక్ష పదవికి ఎన్నిక కావడానికి వీలు కలుగుతుంది.



# తరుముకొస్తున్న మంచినీటి ఎద్దడి

- సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌లు ఏర్పాటు చేయండి
- కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతి



**కడప, మార్చి31(నినాదం న్యూస్):** కడప నగరంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. నగరంలోని మురికివాడలు, మారుమూలనున్న శివారు ప్రాంతాలకు సరఫరా చేస్తున్న నీటి నమూనాలను ప్రయోగశాల ద్వారా పరీక్షించాలని అన్నారు. రాయలసీమ జిల్లాలోని అన్ని ప్రధాన నగరపాలక సంస్థల్లో స్థానిక అవసరాలకు సరిపడా నీటిని నిలువ చేసుకోవడానికి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఉన్నాయి. కడప నగరపాలక సంస్థలో మాత్రం నీటిని నిలువ చేసుకునే జలాశయాలు లేవు అని అన్నారు. పెన్నా నదిలో మోటార్లు బిగించి బండి కనుమ వాటర్ గండి వద్ద క్లోరిన్ కలిపి నేరుగా వివిధ దశల్లో నగరంలోని పలు ఓవర్ హెడ్ ట్యాంకులకు నీటిని పంపిణీ చేస్తున్నారు అన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకుల నుంచి ఇళ్లకు నీటిని చేర్చే డిస్ట్రిబ్యూటరీ పైప్ లైన్లు నాగరాజు పేట, మోచంపేట, బెల్లంమండి, అగాడి తదితర ప్రాంతాల్లో మురుగు కాలువల్లో ఉన్నాయి అని తెలిపారు. త్రాగునీరు సరఫరా విధానంలో ఇబ్బందులు గమనించిన నగర ప్రజలు 90 శాతం మంది ప్రజలు తాగటానికి డబ్బా నీటిని కొనుగోలు చేస్తున్నారు అన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ శుద్ధ మంచినీటి ప్రయోగశాల చేస్తున్న పరీక్షలతోపాటు- నీటిలో మలిన కణాల అంచనా పరీక్ష, నీటిలో ఉన్న ఖనిజాలు లవణాలు పరిమాణాన్ని కొలవడానికి చేసే పరీక్ష, నీటిలో క్లోరిన్ స్థాయిలను తనిఖీ చేయడానికి చేసే పరీక్ష, నీటిలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియాలను గుర్తించడం చేసే పరీక్షలు చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు తక్షణ నిర్మించాలని విజయ జ్యోతి డిమాండ్ చేశారు.

# ఏపీలో 51 కరువు మండలాల ప్రకటన

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**అమరావతి, మార్చి31(నినాదం న్యూస్):** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం కరువు మండలాలపై దృష్టి సారించింది. ఏపీలో కరువు మండలాలుగా 51 మండలాలను ప్రకటించారు. ఇందులో భాగంగానే కరువు మండలాలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. 37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. 14 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రబీ సీజన్ 2024-25 కరువు మండలాలను వెల్లడిస్తూ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కరువు ప్రభావ కమిటీ- నిశితంగా పరిశీలించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు-, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సిసోడియా ప్రకటించారు.

# యువత కోసం పవన్ తపన


- ఉత్తరాంధ్రకు పెట్టుబడులే లక్ష్యం
- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



**విశాఖపట్టణం, మార్చి31(నినాదం న్యూస్):** యువత కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తపన పడుతున్నారని, ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు వస్తాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. విశాఖపట్నంలో ఆయన మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని తపన పడుతున్నతారు.. ఉత్త రాంధ్రకు భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. దీపం పథకం -2, లో భాగంగా 99 లక్షల మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ అందించాము. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసి 24 గంటలలో రైతులకు డబ్బులు అందించాం.. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నాం.. పవన్ కల్యాణ్ గిరిజన గ్రామాలలో పర్యటించి రోడ్లకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక, జనసేన పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలలో అభివృద్ధి, సంక్షేమం అందించదనికి ప్రణాళిక తయారుచేసుకున్నాం అన్నారు నాదెండ్ల మనోహర్.. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభ విజయవంతం అయ్యిందన్న ఆయన.. సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.. అన్ని స్థాయిలలో కమిటీలు ఏర్పాటు-కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. టీడీపీ, బీజేపీతో కలసి ప్రజలు కోసం అంకితభావంతో జనసేన నాయకులు పనిచేయాలని సూచించారు.. గత ప్రభుత్వంలో విశాఖపట్నంలో లాండ్ అడర్ సమస్య సృష్టించారు. ఋషికొండలో ప్రజాధనంతో ప్యాలస్ నిర్మించారు. విశాఖలో భూకబ్జాలకు పాల్పడ్డారు, పర్యావరణం విధ్వసం చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు.. కానీ లభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

# కొడాలి నానికి తీవ్ర గుండె సంబంధ వ్యాధి

- హుటాహుటిని ముంబై తరలింపు



**అమరావతి, మార్చి31(నినాదం న్యూస్):** మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిని మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించారు. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. గత ఐదు రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించిన సమస్యతో మాజీ మంత్రి బాధపడుతున్నారు. ఈ క్రమంలో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు ఆయనను ప్రత్యేక విమానంలో ముంబైకు బయలుదేరి వెళ్లారు. మెరుగైన చికిత్స కోసం ముంబైకి తరలించినట్లు చెబుతున్నప్పటికీ గుండె సంబంధిత వ్యాధితో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని ఏఐజి ఆస్పత్రిలో జీర్ణకోస సంబంధిత వ్యాధితో నాని చేరారు. అయితే ఆయనకు గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెకు సంబంధించి మూడు వాల్వ్ పూడుకుపోయినట్లు తెలుస్తోంది. మాజీ సీఎం జగన్.. హైదరాబాద్‌లోని ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన సమయంలో ఈ విషయాన్ని తెలియజేశారు. దీనిపై హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ప్రయత్నాలు చేసినప్పటికీ సఫలీకృతం కాకపోవడంతో ఆయనను వెంటనే ఎయిర్ అంబులెన్స్‌లో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో హైదరాబాద్ నుంచి ముంబైకి తరలించారు. చాలా యాక్టివ్‌గా ఉన్న నాని.. ఆ తరువాత జీర్ణకోస సంబంధిత వ్యాధి ఉందంటూ హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చేరారు. అయితే కొడాలి నానిని పూర్తిగా పరీక్షించిన వైద్యులు.. ఆయన గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతు న్నట్లు గుర్తించారు. వెంటనే సర్జరీ చేయాలని భావించారు వైద్యులు. అయితే సర్జరీ క్రిటికల్‌గా మారడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ముంబైకు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో ఆయనను ప్రత్యేక ఎయిర్ అంబులెన్స్‌లో సోమవారం ముంబైకు తరలించారు.

# మాజీ మంత్రి కాకాణికి మరోసారి నోటీసులు



**తిరుపతి, మార్చి31(నినాదం న్యూస్):** పొదలకూరు మండలంలో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో సోమవారం విచారణకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డుమ్మా కొట్టారు. గోవర్ధన్ రెడ్డికి పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. దీంతో మరోసారి నోటీసులు ఇచ్చిన పోలీసులు.. మంగళవారం విచారణకు రావాలని ఆదేశించారు. నోటీసులు ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి వెళ్లారు పోలీసులు. అయితే మాజీ మంత్రి అందుబాటులో లేకపోవడంతో బంధువులకు నోటీసులు ఇచ్చారు. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని.. లేకపోతే చట్టపరంగా చర్యలు ఉంటాయని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# నేతల చుట్టూ తిరిగితే పదవులు రావు

- ప్రజల్లోకి వెళితేనే గుర్తింపు దక్కుతుంది
- వారికే పార్టీ పరంగా పదవులు వరిస్తాయి
- విభేదాలు వీడి కలసికట్టుగా పనిచేయాలి
- యలమంచిల టిడిపి కార్యకర్తల సమావేశంలో మంత్రి లోకేశ్





**అనకాపల్లి, మార్చి31(నినాదం న్యూస్):** అందరం కలిసి పోరాడి ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర తిరిగి రాశామని..164 స్థానాలు కైవసం చేసుకున్నామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ అన్నారు. కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని, అయితే కొందరు తమచుట్టూ తిరిగితే పదవులు వస్తాయని అనుకుంటున్నారని, అలాంటి అవకాశం లేదని ముక్కుసూటిగా చెప్పారు. సోమవారం యలమంచిలి నియోజకవర్గంలో కార్యకర్తలు, నేతలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఎవరెంతగా కష్టపడితే అంతగా గుర్తింపు ఉంటుందన్నారు. అందరి చిట్టాలు కంప్యూటర్లలో ఉన్నాయని, చంద్రబాబు నేరుగా పర్యవేక్షిస్తారని అన్నారు. నాయకలు చుట్టూ తిరిగితే లాభం లేదని గుర్తించాలన్నారు. జూన్ నుంచి మనం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకే అగ్రతాంబూలమని, ఆ తర్వాతే ఎవరైనా అని స్పష్టం చేశారు. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని, అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. అలకలుమాని పార్టీ కోసం పని చేయాలని కోరారు. మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించ బోతున్నామని తెలిపారు. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతామన్నారు. పార్టీ కేడర్ అంతా ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే తాను ఎక్కువగా పోరాడుతుంటానని వెల్లడించారు. ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తామన్నారు. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నామన్నారు. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్‌బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలని తెలిపారు. పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారని.. ఎన్నో కేసులుపెట్టి హింసించారన్నారు. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్‌చార్జి ప్రతివారం కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే అని తెలిపారు. తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ సర్పంచ్‌లతో పాటు 10 శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని అన్నారు. తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేష్ తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ





- పెట్టుబడులతో మారనున్న రూపురేఖలు
- ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన మంత్రి లోకేశ్

**విశాఖపట్టణం, మార్చి31(నినాదం న్యూస్):** విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్ గా మార్చుతామని, విశాఖ రీజియన్ పెట్టుబడులకు కేంద్రంగా మారుతోందని మంత్రి నారా లోకేష్ అన్నారు.. ఆర్థికవృద్ధిలో విశాఖను దేశంలోనే ఐదవ స్థానంలో నిలపాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. విశాఖను ఒక బ్రాండ్ గా మార్చుతాం.. విశాఖలో 2029లోపు 5 లక్షల ఐటీ-ఉద్యోగాలను కల్పిస్తామని స్పష్టం చేశారు.. అనకాపల్లి జిల్లా పర్యటన కోసం.. విశాఖకు వచ్చిన ఆయన.. పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయంగా విశాఖ ఎప్పుడూ మమ్మల్ని ఆదరిస్తూనే వుంది... 2019లో రాష్ట్రం అంతా ఒక విధమైన ఫలితం వస్తే.. ఇక్కడ టీడీపీ గెలిచింది.. 2024 ఎన్నికల మెజారిటీలో నాదే రికార్డు అనుకున్నా.. గాజువాక, భీమిలిలో నాకంటే ఎక్కువ మెజారిటీలు రావడం ఇక్కడ ప్రజల ఆదరణకు నిదర్శనంగా అభివర్ణించారు.. విశాఖలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రారంభం కానుంది.. హైడ్రో పవర్ గేమ్ చేంజర్ కానుంది అన్నారు మంత్రి లోకేష్.. గతంలో వెళ్ళిపోయిన లులూ గ్రూప్ మళ్ళీ ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి సిద్ధం అవుతోందని వెల్లడించారు.. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో విశాఖ రూపు రేఖలు మారిపోనున్నాయి.. అంతర్జాతీయ సదుపాయాలతో మరిన్ని స్టేడియాలను నిర్మాణం చేస్తాం అన్నారు.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తయ్యేలోపు ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయాలతో విశాఖ కూడా అంతర్జాతీయ నగరంగా మారుతుందని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు..లోకేశ్ తన రెండో రోజు పర్యటనలో సోమవారం ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్ మెంట్ (డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటు-ంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్‌తో జరిగిన అగ్రిమెంట్ అమలు చేయకపోవడంతో తమ కుటు-ంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్‌ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.నగరంలోని పార్టీ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు బయలుదేరి బీచ్‌రోడ్డులోని హోటల్ నోవాటెల్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.

# హైదరాబాద్ కంటే గొప్పగా విశాఖ

- మంత్రి లోకేశ్



**తిరుపతి, మార్చి31 (నినాదం న్యూస్):** త్వరలోనే ఎవరూ ఊహించని విధంగా విశాఖను అన్ని రంగాల్లో హైదరాబాద్‌కంటే ముందు ఉంచుతానని మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖలో పర్యటిస్తున్న మంత్రి ఆర్కే బీచ్ వద్ద వరుణ్ గ్రూప్ నిర్వహిస్తున్న వరుణ్ బే సాండ్స్ హెూటల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... వరుణ్ బే సాండ్స్ హెూటల్ విశాఖకు ఐకానిక్ గా మారనుందన్నారు. విశాఖ పరిశ్రమలు, ఐటీ హబ్‌గా మార్చుతున్నామన్నారు. గడిచిన 10 నెలల్లో విశాఖకు చాలా ప్రాజెక్టులు తీసుకువచ్చామని.. రానున్న 5 సంవత్సరాల్లో విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా మార్చుతామని చెప్పారు. గడిచిన 10 నెలల్లోనే విశాఖకు టీసీఎస్, మెటల్ ప్లాంట్, హైడ్రోజన్ ప్లాంట్ వంటి సమస్యను తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా తీసుకున్నామని చెప్పారు. ' మన ముఖ్యమంత్రి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చేయమంటున్నారు' అని అన్నారు. ఉత్తరాంధ్రలోనే ట్రిలియన్ డాలర్ ఎకానమీని తీసుకొస్తామని గర్వంగా చెప్తున్నామని తెలిపారు. జగన్ ప్రభుత్వానికి థాంక్స్ చెప్పాలని... 9 నెంబర్లలో లార్జెస్ట్ ఎకనామికల్ సిటీగా ఉన్న విశాఖను పదోవ స్థానానికి దించారని విమర్శలు గుప్పించారు. ఎంపీ భరత్, విశాఖ శాసనసభ్యులు దృష్టి సారించి విశాఖను 5వ లార్జెస్ట్ ఎకనామికల్ సిటీగా నిలబెడతారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ ఐటీ డెస్టినేషన్‌గా మారుతుందన్నారు. విశాఖను దేశంలోనే ఐదవ ఎకనామిక్ క్యాపిటల్‌గా మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని.. విశాఖను ఒక బ్రాండ్‌గా మార్చుతామని చెప్పుకొచ్చారు. ఎన్నికల ఫలితాల్లో తనకు రాష్ట్రంలో అత్యధిక మెజార్టీల స్థానాల్లో మూడవ స్థానం వచ్చినందుకు కొంచెం బాధనిపించిందని.. కానీ మొదటి రెండు అత్యధిక మెజారిటీ స్థానాలు విశాఖకు వచ్చాయన్నారు. దీన్ని బట్టి విశాఖ ప్రజలు తమపై ఎంతో నమ్మకాన్ని పెట్టుకున్నారని అర్థమైందన్నారు. విశాఖ అభివృద్ధి చేసి ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. వరుణ్ గ్రూప్ నిర్మాణం చేపడుతున్న వరుణ్ బే సాండ్స్ హెూటల్ కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాదు... భారతదేశంలోనే ఒక ఐకానిక్ ప్లేస్‌గా మిగులుతుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ వైపు పరుగులు పెడుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, పర్యాటకంగా, ఐటీ పరంగా అభివృద్ధి చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారన్నారు. చంద్రబాబును విశాఖపట్నం ఎయిర్‌పోర్టులోకి నగరంలోకి రాకుండా అడ్డగించారన్నారు. విజయనగరం తీర్థాలు గుడికి వెళుతుంటే బుల్డేజర్లు, జేసీబీలు పెట్టి రాకుండా చేయాలని చేశారని మండిపడ్డారు. లులు గ్రూప్ కూడా త్వరలో విశాఖకు వస్తుందన్నారు. వచ్చే ఐదేళ్లలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని... ఇప్పటికే రోడ్ మ్యాప్ కూడా పూర్తయిందని వెల్లడించారు. విశాఖ అన్ని విధాల అభివృద్ధి చెందడానికి అనువైన ప్రాంతమన్నారు. హెూటల్స్, కాన్సెర్ట్స్, క్రికెట్ మ్యాచ్లు జరిగే వైబ్రేంట్ సిటీ విశాఖపట్నం అని తెలిపారు.

# తిరుపతిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**తిరుపతి, మార్చి31(నినాదం న్యూస్):** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఐదో రోజు సోమవారం శ్రీరామచంద్రుడు మోహినీ అవతారంలో పల్లకీలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధుల్లో జరిగిన ఉత్సవంలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారని, చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుందని, దానిని పంచుకోవడంలో కలహంలో అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరించాడని అన్నారు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీనులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ మోహినీ రూపం తెలియజేస్తుందన్నారు. అనంతరం ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గరుడసేవ నిర్వహించనున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,263 మంది భక్తులు దర్శించుకోగా 25,733 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.65 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# అందరి మన్ననలు పొందిన ఉద్యోగి శ్రీనివాస్..

- మంత్రి నిమ్మల ప్రశంసలు



**పాలకొల్లు, మార్చి31(నినాదం న్యూస్):** సేవా దృక్పథంతో ప్రజలు, ఉన్నత మరియు క్రింది స్థాయి ఉద్యోగుల అందరి మన్ననలు పొందిన ఉద్యోగి శ్రీనివాస్ అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పంచాయతీ రాజ్ గ్రామీణ రక్షిత మంచి నీటి సరఫరా పథకంలో 41 సంవత్సరాల పాటు వర్క్ ఇన్స్పెక్టర్ నుంచి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన మండెల శ్రీనివాస్ కు సోమవారం ఉద్యోగ విరమణ సందర్భంగా ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ పి శ్రీనివాస్ అధ్యక్షతన పాలకొల్లులో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొని మాట్లాడారు. మరో ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ.. ఎలాంటి రిమార్క్ లేకుండా సుదీర్ఘ సేవలు అందించి, శ్రీనివాస్ ఉద్యోగ వర్గాలకు స్పూర్తిగా నిలిచారని అన్నారు. ఆర్డిఓ దాసి రాజు మాట్లాడుతూ వివాదరహితుడిగా శ్రీనివాస్ సేవలందించడం గొప్ప విషయం అని అన్నారు. రిటైర్ అయిన వారు ఎవరైనా సరే డబ్బులు తదనంతరం వారసులు ఇచ్చుకోవాలి తప్ప ముందుగా కుమారులకి ఇచ్చేస్తే చర్మాంకంలో ఇబ్బందులకు గురి అవుతూ ఉన్నవారు ఎంతోమంది తన వద్దకు వస్తున్నారని ఈ విషయంలో జాగ్రత్త పడాలని కోరారు. ఈ సభలో జనసేన నేత బి చిన బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ లు సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, బి . వి గిరి, జడ్పిటిసి నడపన గోవిందరాజులు నాయుడు, డిఈ లు కే దుర్గా రామస్వామి, బివి రమణ, ఏఈలు అశోక్, కనకారావు, సురేష్ బాబు, బుజ్జేశ్వరరావు, మోహన్ రావు, టి శ్రీనివాస్, రవి రాజు, తదితరులు శ్రీనివాస్ సేవలని కొనియాడారు. శ్రీనివాస్ కుమారులు మనోజ్, దిలీప్‌లు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, జీవితంలో ఎలా అభివృద్ధి చెందాలో తన తల్లి,తండ్రి వద్ద నుంచే నేర్చుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఆర్డీవో దాసిరాజు చేతుల మీదుగా ఉద్యోగ విరమణ పొందిన మండెల శ్రీనివాస్, లక్ష్మీ ప్రభ దంపతులను ఘనంగా సత్కరించారు. సభకు లోకేష్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెచ్చేట్టి బాబు, జీవి, రజని కుమార్,ఏఈ వివి రమణ, ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి టి మూర్తి బాబు,, డిటిడిసి బాబు,కాంట్రాక్టర్లు విజయ బాబు, అడ్డాల రామారావు,అన్ని గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, అన్ని గ్రామాల గ్రామ కార్యదర్శులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక

# మహిళ ఆత్మహత్యాయత్నం



**తిరుపతి, మార్చి31(నినాదం న్యూస్):** ఓ వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక ఓ మహిళ రైలు పట్టాలుమీద పడుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చిత్తూరు జిల్లా కేంద్రంలోని కన్నయ్యనాయుడు కాలనీకి చెందిన ప్రియకు ముగ్గురు పిల్లలు. భర్త కూలీ పనులు చేస్తుంటే.. ప్రియ నాలుగు ఇళ్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో పిల్లాడి స్కూల్ ఫీజు కట్టేందుకు రెండు నెలల కింద రాజా అనే వ్యక్తి నుంచి రూ.10వేలు అప్పుగా తీసుకున్నారు. ఇందుకు గానూ ప్రతివారం రూ.3వేల చొప్పున రెండు నెలలు చెల్లించారు. అయినప్పటికీ ఇంకా డబ్బులు కట్టాలని రాజా వేధించాడు. ఇప్పటివరకు కట్టిన మొత్తాన్ని వడ్డీ కింద జమ చేసుకున్నానని.. అసలు రూ10వేలు ఇచ్చి తీరాల్సిందేనని ప్రియను రాజా బెదిరించాడు. డబ్బులు చెల్లించాలని ప్రియకు ఫోన్ చేసి అసభ్యంగా తిడుతూ వేధించాడు. దీంతో అవమానం భరించలేక ఆదివారం మధ్యాహ్నం నాడు ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంది. మెసానిక్ మైదానం సమీపంలోని రైల్వే పట్టాలపై పడుకుంది. అయితే మరో 15 నిమిషాల్లో రైలు వస్తుందనగా.. ప్రియను గుర్తించిన జ్ఞానరాజ్ అనే వ్యక్తి పోలీసులకు సమాచారం అందించాడు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ప్రియను బలవంతంగా పట్టాలపై నుంచి పక్కకు లాక్కెళ్లారు. అనంతరం ఆమె ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలని అనుకుందో కారణాన్ని తెలుసుకున్నారు. ప్రియను వేధించిన రాజాపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతని కోసం గాలింపు చేపట్టారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

- ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే





**మణుగూరు మార్చి 31( నినాదం న్యూస్) :** మణుగూరు మండలంలో అన్ని ముస్లిం దర్గాలో రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నిన్న వేగుచుక్కని చూసిన ముస్లిం సోదరులందరూ ఈరోజు సాంప్రదాయబద్ధంగా రంజాన్ వేడుకలను అన్ని దర్గాలలో ఘనంగా నిర్వహించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని మణుగూరులో అన్ని మసీదులను దర్గాలను రంగురంగులు పూలతో అలంకరించి ముస్తాబు చేశారు. ముస్లిం సోదరులు పేద ముస్లింలకు రంజాన్ తోఫాను ఉచితంగా పంపిణీ చేశారు. రంజాన్ వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముస్లిం సోదరులతో సర్వమత ప్రార్థనలో పాల్గొని అల్లాను వేడుకుని పూజలు నిర్వహించారు. మతసామరస్యానికి అతీతంగా ముస్లిం సోదరులు స్థానిక ఎమ్మెల్యే శాంతి చిహ్నంతో కూడిన టోపీని ధరించి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్ని దర్గాల్లో ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వారితో కరచాలం చేస్తూ ఆలింగనం చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాకను పురస్కరించుకొని స్థానిక ముస్లిం సోదరులు ఆయనకు సేమియా స్వీట్ ని కూడా అందించారు. అలాగే అన్ని మసీదులు దర్గాలను స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి సందర్శించి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్‌ను పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచే ముస్లిం సోదరులు సాంప్రదాయబద్ధంగా ప్రార్థన నిర్వహిస్తూ 30 రోజులు ఉపవాస ఉపవాస దీక్షను విరమించారు.

## స్వాతంత్ర సమరయోధురాలు పల్లె బోయిన పుల్లమ్మ దశదినకర్మ కార్యక్రమం

### పాల్గొన్న మల్లిబాబుయాదవ్,చిలకల వెంకట నరసయ్య



**ఖమ్మం, మార్చి31( నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు, కీర్తిశేషులు, మాజీ ఎంపీపీ పల్లెబోయిన శంకర్, పల్లెబోయిన చంద్రం మాతృమూర్తి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు పల్లె బోయిన పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వగ్రామ మైన రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో మరణించడంతో మంగళవారం నాడు జరిగిన వారి దశ దిన కర్మ కార్యక్రమాలలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మాతృమూర్తి చనిపోవడంతో వారి కుమారుడైన పల్లెబోయిన చంద్రం ను ఓదార్చి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఖమ్మం జిల్లాలో యాదవుల అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రం గారి మాతృమూర్తి చనిపోవడం చాలా తీరనిలోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు పల్లెబోయిన భారతి, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు నాగేశ్వరరావు చేతుల నాగేశ్వర రావు,కాకనబోయిన మధు, వాకధాని పుల్లారావు పల్లె బోయిన రవి అల్లిక అంజయ్య, పల్లెబోయిన పుల్లారావు,వాకదాని కోటేశ్వరరావు మొరిమేకల కోటయ్య, బండారు ప్రభాకర్, దేవరాజ్ శీలం పుల్లయ్య భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు, చిర్ర శంకర్ కాకనబోయిన బోయిన సంగయ్య, పల్లెబోయిన చంద్రం పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**ఖమ్మం, మార్చి31( నినాదం న్యూస్):** గుర్తుతెలియని 30 సంవత్సరాల యువకుడు ఖమ్మం మున్నేరులో నీటిలో కుళ్ళిపోయి ఉండగా ఖమ్మం రూరల్ పోలీస్ వారు ప్రజా సమాచారం మేరకు మృతదేహాన్ని గుర్తించి అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చేరుకున్న అన్నం ఫౌండేషన్ పోలీసులు, ప్రజల సమక్షంలో మృతదేహాన్ని ఏటి నీటిలో నుండి ఒడ్డుకు తీసి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించిన అన్నం ఫౌండేషన్ మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు మృతుడికి షర్టు లేదు దీని ఫ్యాంట్ మాత్రమే ఉన్నది అలాగే ఎడమ చెవికి పోగు లాంటిది ఉన్నది ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# వైరా అమ్మాయికి గ్రూప్ వన్‌లో 129వ ర్యాంక్

- తొలిప్రయత్నంలోనే విజయం సాధించిన సాహితీ
- ఐఏఎస్ నా లక్ష్యం: లక్ష్మీ సాహితీ



**వైరా మార్చ్ 31 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో వైరా కి చెందిన సంగేపు లక్ష్మి సాహితి రాష్ట్రంలో 129 ర్యాంకు, మల్టీ జోన్ 1 లో 69 వ ర్యాంకు సాధించింది. వైరా మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సంఘపు వెంకటేశ్వర్లు కవిత దంపతులకు కొడుకు కూతురు ఉన్నారు. రెండో సంతానమైన లక్ష్మీ సాహితీ ఐఏఎస్ లక్ష్యంగా ప్రిపరేషన్ ప్రారంభించింది. ఎలాంటి కోచింగ్ లేకుండా హైదరాబాదులో ఉంటూ ఇంటి వద్దనే పట్టుదలతో రోజుకు 12 గంటలు చదువుపై దృష్టి సాధించి గ్రూప్ వన్‌లో ర్యాంకు సాధించింది. సంఖ్యపు వెంకటేశ్వరరావు ఎల్ఐసి ఏజెంట్‌గ ఉంటూ వైరాలో నివాసముంటున్నాడు. సంగేపు సాహిత్య ఒకటి నుంచి ఏడువ తరగతి వరకు వైరా మధు విద్యాలయం, 8 నుంచి 10వ తరగతి వరకు ఖమ్మం రేజోనేస్ ,ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య, డిగ్రీ హైదరాబాద్ నారాయణ ఇంటిగ్రేటెడ్ కళాశాల, పీజీ ఎంఏ ఉసుమనియ యూనివర్సిటీ అనుబంధం ప్రొఫెసర్ రాంరెడ్డి యూనివర్సిటీలో పూర్తిచేసింది. ఆంధ్ర ఏపీపీఎస్ మెయిన్స్ పరీక్షలకు సెలెక్ట్ అయిన లక్ష్మీ సాహితీ ఇంటర్వ్యూలో సక్సెస్ కాలేక పోయింది. అయినా పట్టుదలతో హైదరాబాదులోనే ఉంటూ ఎలాంటి కోచింగ్ సెంటర్ కు వెళ్లకుండా చదువుకుంటూ శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ వారు పెట్టిన టెస్ట్ సిరీస్లను రాసి పట్టుదలతో ముందుకు సాగింది. హరీష్ అనే ఉపాధ్యాయుడు ఇచ్చిన గైడెన్స్ తనని పట్టుదలగా ముందుకు సాగించాయని భవిష్యత్తులో ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని తెలిపింది. సమాజంలో ఆడపిల్లలను చిన్నచూపు చూడొద్దని ఆడపిల్లలు అన్నిటిలో రాణిస్తారని ముఖ్యంగా ఉమెన్స్ సేఫ్టీ ఎంతో ఉపయోగమని అన్నారు. ఖమ్మంలో చదువుకునే సమయంలో పాఠశాల వారు పెయింటింగ్ కాంపిటేషన్ కు తీసుకెళ్లిన సమయంలో నేను పెయింటింగ్ వేస్తుండగా అప్పటి కలెక్టర్ సిద్ధార్థ జైన్ వచ్చి నా పెయింటింగ్‌ను తిలకిస్తున్నారు. కానీ కలెక్టర్ అని నాకు తెలియదు తర్వాత ఉపాధ్యాయులు సిద్ధార్థ జైన్ కలెక్టర్ అని చెప్పడం జరిగింది . అప్పుడే నా మనసులో నేను ఎందుకు ఐఏఎస్ కాకూడదు అనే ఆలోచన తట్టింది ఆ ఆలోచనతో ఆ పట్టుదలతోనే ఐఏఎస్ కావడమే ధ్యేయంగా ప్రిపరేషన్ ప్రారంభించడం జరిగిందని. ప్రస్తుతం గ్రూప్ వన్‌లో ర్యాంకు సాధించాను ఐఏఎస్ లక్ష్యంగా ముందుకు కొనసాగుతా అని లక్ష్మీ సాహితి తెలిపింది.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థన చేస్తున్న ముస్లింలు



**వైరా మార్చి31 (నినాదం న్యూస్)** వైరా నియోజకవర్గ కేంద్రంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదిన సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ జైపాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు, పెరుగు ప్రసాద్ ,పలువురు రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న పల్లా కిరణ్

### నిరుపేద మహిళలకు చీరల పంపిణీ



**ఖమ్మం, మార్చి31( నినాదం న్యూస్):** ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ తల్లి ప్రథమ వర్ధంతిలి సందర్భంగా వారి తల్లి జ్ఞాపకార్థం కుల మతాల కు అతీతంగా అన్ని వర్గాల సుమారు 300 మంది నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా నిజమైన ప్రజా నాయకులు, బడుగు బలహీన వర్గాల పెన్నిధి, కీర్తిశేషులు పల్లా జాన్ రాములు అడుగుజాడల్లో నడుస్తూ పల్లా కిరణ్ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను నెమరు వేసుకొని మహిళలు పల్లా కిరణ్ కి కృతజ్ఞతలు తెలిపారు .

# ఎంపీ వద్దిరాజుకు టియుడబ్ల్యుజె (ఐజెయు) సన్మానం

- జర్నలిస్టుల రైల్వేపాస్‌లపై రాజ్యసభలో గళం విప్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు



**ఖమ్మం, మార్చి 31( నినాదం న్యూస్):** జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల పున:రుద్ధరణపై ఇటీవల రాజ్యసభలో గళం విప్పడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రితో చర్చలు జరిపి 50శాతం రాయితీను తిరిగి కొనసాగించేవిధంగా క్రిషి చేస్తున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను సోమవారం ఖమ్మం నగరంలోని ఆయన స్వగ్రహంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ముఖ్య నేతలు కలిసి క్రతజ్ఞతలు తెలిపి మెమోంటోతో సత్కరించారు.కరోనా కు ముందు దేశవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టులకు రైల్వే ఛార్జీలో యాభైశాతం రాయితీ సౌకర్యం ఉండేది.కరోనా అనంతరం ఈ రాయితీని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి రైల్వే పాస్ ల జారీ చేయడాన్ని కూడా నిలిపివేశారు. ఈ విషయంపై టియుడబ్ల్యుజె (ఐజెయు) పలు మార్లు ఎం పి వద్దిరాజును కలిసి విన్నవించడం జరిగింది. దీనికి స్పందించిన వద్దిరాజు ఇటీవల రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చారు.రాజ్యసభలో ప్రస్తావించడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వీని కుమార్ తో ప్రత్యేకంగా భేటి అయ్యి జర్నలిస్టుల రైల్వే రాయితీ గురించి ప్రత్యేకంగా వివరించి చెప్పారు.రైల్వేలో ప్రయాణించే వారందరికి టిక్కెట్ ధరలో 50శాతం తగ్గించి అందిస్తున్నామని మంత్రి వివరించగా జర్నలిస్టులకు ఆ యాభై శాతంలో మరో 50శాతం రాయితీ కల్పించాలని వద్దిరాజు విపులంగా వివరించగా దానికి కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తం చేశారు.ఈ రాయితీ సౌకర్యాన్ని పున:రుద్దరించేంత వరకు కేంద్రం పై వత్తిడి తీసుకొస్తానని ఈ సందర్భంగా వద్దిరాజు జర్నలిస్టులకు వివరించారు. రైల్వే సౌకర్యంతో పాటు జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చినా తాను ముందు ఉంటానని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం తాము కూడా క్రిషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కె రాంనారాయణ,జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణు గోపాలరావు,ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జ్ ,జిల్లా నాయకులు నల్లజాల వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్,నగర కమిటి అధ్యక్షులు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం, మార్చి31( నినాదం న్యూస్ ):** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా గాంధీచౌక్ ఈద్గా నందు ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసారు.అనంతరం కార్పొరేటర్ మక్బుల్,మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,మాజీ కౌన్సిలర్ నజీముద్దీన్,టౌన్ మైనారిటీ అధ్యక్షుడు షంసుద్దీన్ ,ప్రచార కార్యదర్శి షకీనా,నాయకులు తోసిఫ్,ఖయ్యుమ్, మస్తాన్, మున్నా, అహ్మద్, ఆసిఫ్,షౌకత్,హకీమ్,ముజాహిద్,అబ్బాస్,అసద్,అఫ్జల్,వాహద్ తదితరుల ఇంటికి వెళ్ళి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్య క్షుడు పగడాల నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,కార్పొరేటర్ కూరాకుల వలరాజు, మక్బుల్, నాగండ్ల కోటేశ్వరరావు,పసుమర్తి రామ్మోహన్,పల్లా రోజ్ లీనా, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లామైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,నాయకులు పాలడుగుపాపారావు, దనాలకొండయ్య, మాటేటి కిరణ్, దయాకర్, అశోక్, వీరేందర్, పిరోజ్, చోటు, సోహైల్, చంటి,ఇజారుద్దీన్,షారుఖ్,వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిసిసిబి చైర్మన్‌ని పరామర్శించిన మాజీ మంత్రి



**ఖమ్మం, మార్చి31( నినాదం న్యూస్):** మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం సత్తుపల్లి వెళ్తుండగా నూతన కలెక్టరేట్ వద్ద గేదె రోడ్డుకు అడ్డంగా రాగ కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది.కారులో ప్రయాణిస్తున్న నాగభూషణం మరియు అతని భార్యకు స్వల్ప గాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

# రోడ్ల విస్తరణతో మారనున్న జవహర్ నగర్ రూపురేఖలు

- శర వేగంగా నలువైపులా 100 ఫీట్ల రోడ్ల విస్తరణ పనులు
- కాప్రా తాసిల్దార్ సుచరిత



**జవహర్ నగర్ మార్చి 31 (నినాదం న్యూస్):** రోడ్ల విస్తరణతో జవహర్ నగర్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని శరవేగంగా నలువైపులా రహదారుల పనులు జరుగుతున్నాయని కాప్రాతహసిల్దార్ సుచరిత అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశాల మే రకు కాప్రా తాసిల్దార్ సుచరిత ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని చెన్నాపురం చౌరస్తా నుంచి నలువైపులా విస్తరిస్తున్న రోడ్ల పనులు సోమవారం హెచ్ఎండిఏ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ రోడ్ల విస్తరణకు ఎలాంటి ఆటంకాలు లేవని పనులు వేగంగా జరుగుతున్నాయని చెన్నాపురం నుంచి డెంటల్ కాలేజీ రోడ్డులో విస్తరణ పనులు మొదటి దశకు చేరువలో ఉందని కరెంటు స్తంభాలు చెట్లను తొలగిస్తున్నారని అన్నారు. రోడ్ల విస్తరణలో కోల్పోతున్న ఇళ్లను గుర్తించామని వ్యాపారస్తులు షెడ్లను తొలగించారని త్వరలోనే పనులు పూర్తయితాయని తెలిపారు. అనంతరం రోడ్ల నాణ్యత ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఈఈ జీవన్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, టి పి ఓ స్రవంతి, రెవెన్యూ మున్సిపల్ హెచ్ఎండిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుల రంజాన్ వేడుకలు



**ఆళ్లపల్లి, మార్చి 31 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంతో పాటు మర్కోడులో ముస్లిం సోదరులు రంజాన్ (ఈదుల్ ఫితర్) పర్వదినాన్ని సోమవారం జరుపుకున్నారు. ఈ ఏడాది రంజాన్ మాసంలో 30 రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు పాటించి సోమవారం నింగిలో నెలవంక కనిపించడంతో ముస్లింలు రంజాన్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా మసీదులో నమాజ్ చేసుకొని ముస్లిం సోదరులు జరుపుకున్నారు.

- మణుగూరులో తీవ్ర రూపం దాల్చిన మంచినీటి ఎద్దడి
- ఇసుక దిబ్బలపై సాహస యాత్ర చేస్తున్న అధికారులు

# ముఖం చాటేసిన గోదావరి నది







**మణుగూరు మార్చి 31( నినాదం న్యూస్) :** గడిచిన 20 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా గోదావరిలో నీరు ఇంకిపోయింది. దీంతో త్రాగు నీరు అందించే జీవనదిగా ఉన్న గోదావరి ముఖం చాటేసింది. దీంతో మణుగూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో గోదావరి నీ నమ్ముకుని ఉన్న సుమారు 30 గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చింది. గోదావరి నదికి ఎగువ భాగంలో దిగువ భాగంలో ఫ్యాక్టరీలు నిర్మించడం, గోదావరి నీటిని ఫ్యాక్టరీలన్నీ తోడేసుకోవడంతో ఇసుకదిబ్బలు బయటపడ్డాయి. దీంతో మణుగూరు మండలం చిన్న రావి గూడెం గోదావరి ప్రాంతంలో ఉన్న త్రాగునీరు సరఫరా చేసే ఇంటెక్ వాల్ పూర్తిగా ఎండిపోయింది. దీంతో గత పది రోజుల నుంచి మణుగూరు ప్రాంతంలో త్రాగినీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. గోదావరి నమ్ముకుని ఉన్న మిషన్ భగీరథ ఇంటెక్ వాల్ కూడా మంచినీటి సరఫరాను అందించలేక పోతుంది. దీంతో మణుగూరు మున్సిపాలిటీ అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిన్న రావిగుడం వద్ద గోదావరికి అవతల భాగంలో ఉన్న పర్ణశాల దగ్గర నుండి ఇసుకదిబ్బలను జెసిబిలు సహాయంతో అవతల నుంచి చిన్నరావి గూడెం ఇంటెక్ వాల్ వరకు ఇసుక దిబ్బలను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారు. సుమారు 7 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరి వెడల్పులో ఇసుక దిబ్బలు తొలగించడం సాహసంతో కూడిన పని. ఇది కూడా ఎంతో ఖర్చుతో కూడిన పని కానీ మున్సిపాలిటీ అధికారులు ప్రయత్నం ఫలించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. అంతటి నదిలో ఇసుకదిబ్బలను సాహసపేతంగా తొలగించడం అవతల బాగా నుంచి ఇవతల వరకు నీరు వస్తుందని ఆశలు సన్నగిస్తున్నాయి. ఆ నీరు రానట్లయితే మణుగూరు పట్టణంలో దాహార్తి తీర్చే అవకాశమే లేకుండా పోతుంది. ఇప్పటికే ఇసుక కోరీలు వలన గోదావరి నది భూగర్భలు జలాలు ఎండిపోవడంతో ఈ పరిస్థితి దాపురించినట్లు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉంటే గోదావరి పరివాహక ప్రాంతాల్లో బోరు పంపుల్లో కూడా భూగర్భ జలాలు ఎండిపోవడంతో, జల మట్టాలు భూపాతాళానికి వెళ్లిపోయాయి. ఎటు చూసినా మంచినీటి ఎందడి తీరే పరిస్థితి లేకపోవడంతో అధికారులు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు స్థానిక ప్రజలు అంటున్నారు. ఇసుక రీచ్‌ల వలన మణుగూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం చూపినట్లు భూగర్భ శాఖ అధికారులు కూడా అంచనాలు వేస్తున్నారు. వర్షాకాలం చూస్తే ఇంకా నాలుగు నెలల వరకు వర్షాలు కురిసే పరిస్థితి లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన మొదలైంది. ఇసుక బకాసురుల బరిదిగింపుతో గోదావరి నది వెలవెలబోతుంది.

వేసవికాలంలో చాపల కోసం వేటాడే జాలర్లు కూడా పనులు లేక వస్తువులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోవు మూడు నెలలు కాలంలో ఇదే పరిస్థితి కొన సాగితే స్థానికంగా ప్రజలు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలుఆందోళనచెందుతున్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి ఇసుక బకాసురుల ఆగడాలను కట్టిపెట్టాలని భూగర్భ జలాలు పునరు ద్యోంచే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, మార్చి 31(నినాదం న్యూస్):** మండల పరిధిలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మొండివర్రె గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని నాణ్యతలో ఎటువంటి రాజీ పడకుండా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పవిత్ర రంజాన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మొండివర్రె గ్రామ శాఖ అధ్యక్షులు షాకీర్ పాషా ఇంట్లో నిర్వహించిన రంజాన్ వేడుకలో పాల్గొన్నారు. ఈ క్రమంలో అదే గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, గ్రామ శాఖ పాలకవర్గ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకకి హాజరైన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మార్చి 31 (నినాదం న్యూస్):** నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన న్యాయవాది మహంకాళి ప్రభాకర్ కుమారుడు యశ్విన్ మొదటి పుట్టినరోజు వేడుక సోమవారం జరిగింది. ఈ వేడుకలకునర్సంపేట శాసన సభ్యులు దొంతి మాదవరెడ్డి హాజరై చిన్నారులు ప్రేమాసి యశ్విన్ లను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ,బూరుగు నరేష్ తదితరులు చిన్నారులను ఆశీర్వదించారు.

## కోదాడలో ఘనంగా రంజాన్ పండుగ

### -ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ పక్షాల నాయకులు



**కోదాడ, మార్చి 31(నినాదం న్యూస్):** అల్లా ఆశీస్సులతో సమాజంలో శాంతి సామరస్యాలు ఐక్యత సోదర భావాలు పెంపొందాలని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాదీర్ రషాదీ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఈద్గాలో రంజాన్ పర్వదినం సందర్భంగా సామూ హిక ప్రార్ధనలు నిర్వహించి మాట్లాడారు. రంజాన్ మాసం లో ఆచరించిన ఉపవాస దీక్షల స్ఫూర్తితోనే అందరూ తమ జీవితాన్ని పరిపూర్ణంగా గడపాలన్నారు. దివ్య ఖురాన్ ఆవిర్భవించిన మాసం రంజాన్ మాసం అని రంజాన్ మాస దీవెనలు ప్రజలందరికీ కలగాలన్నారు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షకులకు మతాలకు కులాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ పండుగ అందరి జీవితాల్లో ఆనందాల నింపాలన్నారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. కోదాడ పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద సామూహిక ప్రార్ధనలో ఉన్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి సిపిఎం తదితర రాజకీయ పక్షాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మహబూబ్ జానీ, ఎర్నేని బాబు,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, బొలిశెట్టి కృష్ణయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**కోదాడ,మార్చి 31 (నినాదం న్యూస్):** కోదాడలో రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు కాంగ్రెస్ పార్టీ పట్టణ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్.కె అలీ భాయ్ నివాసంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారా యణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు వారి కుటుంబానికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఆవుదొడ్డి ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాకుల వెంకటేశ్వరుడిపై నిర్లక్ష్యమేల?

- ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం
- పట్టించుకోని అధికారులు, ప్రజాపతినిధులు
- దుర్వాసనలోనే భక్తుల మొక్కులు
- గిరిజన భక్తులకు తప్పని తిప్పలు



**డోర్నకల్/మరిపెడ మార్చ్ 31 (నినాదం న్యూస్):** మరిపెడ మాకుల వెంకటేశ్వర స్వామి,మ్యారమ యాడి, భావ్ సింగ్ భావ్ మా మొర ఆలకించవా అంటూ భక్తులు వేడుకుంటున్నారు.కొలిచిన వారికీ కొంగు బంగారంగా భావించి ఎంతో దూరం నుంచి ఆలయానికి వస్తే సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని భక్తులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు... గిరిజన భక్తులు ఎంతో దూరం నుండి మాకుల ఆలయ దర్శనానికి ఆది, సోమవారాలలో అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకుంటే కనీస వసతులు లేకపోవడం దారుణం,ఆలయ పరిసరాలలో ఎక్కడ పడితే అక్కడ చెత్త కనబడుతున్నది.దేవస్థాన నిర్వహణ లోపమో... పారిశుద్ధ్య సిబ్బందిపై ఆజమాయిషి లేకనో..వెరసి ఆలయ పారిశుద్ధ్యం తీరు బాగాలేదంటున్నారు.

**సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న మాకుల ఆలయం**

గిరిజన దేవుళ్ళ పై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఓ భక్తుడు ఆవేదన ను వ్యక్తం చేసారు. మాకుల ఆలయానికి అధికంగా గిరిజన భక్తులే దర్శించుకోవడం విశేషం కావడం..కానీ కనీస వసతులు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు.మంచినీటి సౌకర్యం లేక, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం, భక్తుల తమ బాధలను ఎవరికీ చెప్పుకోవాలో అర్థంకానీ పరిస్థితులో మాకుల ఆలయం ఉందన్నారు.

## ఉమామహేశ్వర టిఫిన్ సెంటర్ ప్రారంభం



**డోర్నకల్/మరిపెడ మార్చ్ 31 (నినాదం న్యూస్):** ఇక్కడ దోస కానీ,ఇడ్లీ గాని, బోండా గాని,వడగాని తింటే జీవితంలో మర్చిపోరు.ఇది ఎక్కడో కాదు మరిపెడ మున్సిపల్ సెంటర్లోనే కార్గిల్ దగ్గర ఉమా మహేశ్వర టిఫిన్ సెంటర్ ను ప్రారంభించారు.టిఫిన్ సెంటర్ యజమాని ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.మా టిఫిన్ సెంటర్లో అతి తక్కువ ధరకే 30 రూపాయలకే టిఫిన్ ప్లేటు ఇస్తున్నామన్నారు.తమ దగ్గర ఇడ్లీ, దోసా, వడ, బోండా లు అనేకమంది తింటున్నారన్నారు.ఈ హెూటల్లో దోశ తింటే మర్చిపోరు. ఇక్కడ ప్రతిరోజు జాతరల వస్తుంటారు. వరంగల్‌ఖిఖమ్మం హైవే పై ఉన్న కార్గిల్ అమరవీరుల స్థూపం వద్ద ఉంది. అయితే ద్విచక్ర వాహనాలు, కార్లు తదితర వాహనాలలో వెళ్లే వారికి పార్కింగ్ కూడా సౌకర్యం ఉంటుందన్నారు..ఈ కార్యక్రమంలో ఆకుల ఉమారాణి, ఉమా, నవీన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకలు పండుగలు



**వనపర్తి ప్రతినిధి, మార్చి 31 (నినాదం న్యూస్)** హిందూ, ముస్లింలు కలిసి రం జాన్, ఉగాది పండు గలు జరుపుకోవడం శుభ సూచి కమని సామాజిక సేవకుడు మెకానిక్ శ్రీను అన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలోని మెకానిక్ శ్రీను తన కార్యాలయంలో 22వ వార్డు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెకానిక్ శ్రీను మాట్లాడుతూ హిందూ, ముస్లింల పండుగలు మతసామరస్యానికి ప్రతీకంగా నిలుస్తున్నాయని చెప్పారు. 22 వ వార్డు ప్రజల సంక్షేమం కోసం ఏళ్ల వేళల కృషి చేస్తానని మెకానిక్ శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తార్, వాజీద్ అలీ ఖాన్, సాజిద్ అలీఖాన్, మజీద్, ఆమెర్ వెంకటేష్, నాగన్న తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం

- పేదల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం
- పథకం చారిత్రాత్మకంలి
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ చౌకధరల దుకాణంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డితో కలిసి ఆయన ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపు నిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరన్నర కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఏ సందర్భంగా సన్న బియ్యం పంపిణీ పథకం రాష్ట్ర ప్రజలకు కలిగించే ప్రయోజనాలను మంత్రి వివరించారు. పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారా పేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్నిచేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ అనేది నిరంతరాయంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా పేద కుటుంబాలకు భారం తగ్గుతుందని తెలిపారు. రేషన్ కార్డులు పంపిణీ చేపట్టి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందిస్తామని తెలిపారు.అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఎస్ఓ రాములు, ఆర్డిఓ రవి, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మార్చి 31(నినాదం న్యూస్):** పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ పట్టణంలోని ఈద్గా మైదానంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూరంజాన్ అనేదినిస్వార్థతకు, ఉపవాసానికి,ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైనసమయమన్నారు.ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి, దయా కరుణలునింపుతుందన్నారు.అన్ని మతాల మధ్య సౌహార్దం, భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తుచేస్తుందని పేర్కొన్నారు.ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కుటుంబాల్లో ఆనందం,శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగాకోరుకుంటున్నానన్నారు.నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి,మతభేదాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా కృషి కొనసాగుతుందన్నారు. అందరి ఆశీర్వాదాలతో ప్రజాసేవ నిరంతరం సాగుతుందని ఎమ్మెల్యే మాదవారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ముస్లిం పెద్దలను, మతగురువులను కలిసి పరస్పర శుభాకాంక్షలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమం లోనర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్,నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ,కొల్లి వెంకట సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు ఉస్మానియా మస్జిద్ కమిటీ కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్ ఎండి అన్వర్,తాజ్ హెూటల్ సోదరులు షమీం షఫీక్ ,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,దొడ్డ విజయ్ తాళ్లూరి నరసింహస్వామి,పోలిశెట్టి భాను,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కొత్తకొండ గణేష్, పేరాల ఉపేందర్,పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, మూసిన శ్రీనివాస్, గుంటుపల్లి ప్రభాకర్ రావు,మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి,బత్తుల సుబ్బారెడ్డి, రామారపు రాము,యాకుబ్ పాష,ఎండీ ఇబ్రహీం, ఎండి అఫ్జల్ అమీర్, యాకుబ్ పాషా సలీం, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభయాత్ర కరపత్ర ఆవిష్కరణ



**నర్సంపేట, మార్చి 31(నినాదం న్యూస్):** విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా 12 వ తేదీన వీర హనుమాన్ విజయ యాత్ర శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ నర్సంపేట ప్రఖండ అధ్యక్షులు చోల్లేటి జగదీశ్వర్ కార్యదర్శి వేల్పుల శ్రీధర్ బజరంగ్ దళ్ కన్వీనర్ మేరుగు శోభన్ కుమార్ తెలిపారు. సోమవారం నర్సంపేట లోని శివాంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి కరపత్ర ఆవిష్కరణ చేసి వారు మాట్లాడుతు శోభాయాత్ర ప్రారంభంలో వెయ్యి మందితో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుందన్నారు. సాయంత్రం 3:30 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీశ్రీశ్రీ జగద్గురు శ్రీకాంతేంద్ర స్వాములవారు శోభయాత్ర ప్రారంభిస్తారు నర్సంపేట అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శోభయాత్ర ప్రారంభమై సర్వపురం హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ హారతి తో ముగుస్తుంది హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్ర విజయవంతం చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బద్దిక్ ప్రముఖ్ భాషబోయినా వెంకటేష్, విశ్వ హిందూ పరిషత్ జిల్లా సహా కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట సేవా ప్రముఖ్ డా. వీరన్న,గో రక్ష ప్రముఖ్ గన్నోజు నాగార్జున,సురక్ష ప్రముఖ్ చరణ్ లీగల్ సెల్ కన్వీనర్ రాజు, ఖానాపురం బజరంగ్ దళ్ కన్వీనర్ హరిప్రసాద్, నల్లబెల్లి ప్రముఖ్ శంకర్ రెడ్డి, యాదండ్ల రాజు,గడ్డం రాము కిరణ్ హనుమాన్, గురుస్వాములు రాజన్న, గోపగాని వెంకటేశ్వర్లు, సుదర్శన్, రాము, రాందాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**మంగపేట, మార్చి 31 ( నినాదం న్యూస్ ) :** రంజాన్ వేడుకలను సోమవారం మంగపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నెల ప్రారంభం నుండి నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లీం సోదరులు ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను జరుపుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కమలాపురం, మంగపేట, రాజుపేట, దోమెడ, పూరేడుపల్లి తదితర గ్రామాలలో ఉన్న మసీదులలో ఆయా ప్రాంతాల ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లిం సోదరులు ఉదయాన్నే లేచి నూతన వస్త్రాలు ధరించి తమ తమ సమీపంలోని ఈద్గా కు చేరుకుని ముస్లిం మత గురువుతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చెడు ఆలోచనలు, అధర్మం, అసత్యం లాంటివి నియంత్రించుకునే విధంగా ఉపవాసదీక్షలు చేసి అల్లాను కొలువడమే రంజాన్ మాసం ప్రాముఖ్యత అని ముస్లిం పెద్దలు తెలిపారు.ప్రజలు అంతా సుభిక్షంగా, కలిసిమెలిసి, సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో జీవించాలని ప్రార్ధనలు చేసినట్లు ముస్లీం పెద్దలు తెలిపారు. హిందూ ముస్లిం భాయి భాయి అంటూ హిందూ సోదరులు సైతం ముస్లిం సోదరులు కలిసి ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మండల వ్యాప్తంగా జరిగిన రంజాన్ వేడుకలలో టీ.వీ.హిదాయతుల్లా, టీ.వీ. నేహమతుల్లా, ఎం.డి.ఇషాక్, అజారుద్దీన్, రఫీ, గఫార్, బాబా, ఇంతియాజ్ ( భుట్టో ), సయ్యద్ రషీద్, తాహెర్, మహబూబ్ ఖాన్, ఖలీద్, ఖలీల్, ఖరీం, ఇజాజ్ పాషా, షాహజాన్, సయ్యద్ హుస్సేన్, ఇస్సార్ ఖాన్, అన్వర్, ఎం.డి.యూనిస్, ఎం.డి.ఆరీఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మాకుల క్షేత్ర ఆలయ కార్య నిర్వహణ అధికారి మొండి వైఖరిని విడాలి

- జాదవ్ రమేష్ నాయక్



**డోర్నకల్/మరిపెడ మార్చ్ 31 (నినాదం న్యూస్):** విగ్రహ ప్రతిష్ఠ మ్యారామ యాడీ లేదా దండి మ్యారామ యాడీ లేదా జగదాంబ మాత పేరు మీద విగ్రహ ప్రతిష్ఠ చేయాలి.మారెమ్మ కు లంబాడీలకు ఎలాంటి సంబంధం లేదాని జాదవ్ రమేష్ నాయక్ అన్నారు.రాష్ట్రం లో ఎంతో మంది బంజారాలు బావ్ సింగ్ బావ్ పేరు మీద డోర్నకల్ నియోజకవర్గ మరిపెడ మండల మరిపెడ రెవిన్యూ గ్రామ పరిధి లో ఉన్న మాకులా తండా లో ఉన్న మాకుల పుణ్య క్షేత్రానికి దర్శించుకుంటారు.ఇది మా గిరిజన లంబాడీల యొక్క తర తరాల నుండి జరుగుతున్న ఆనవాయితీ.మా బంజారాల యొక్క సప్త భవాని మాత లో ఒక్కటి అయిన మ్యారమా యాడీ( జగదంబ మాత) ను కూడా ఈ రోజు మారేమ్మ గా మార్చాలి.అని విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్న విధానమును లంబాడీలుగా మేము ఖండిస్తున్నాం, ఇప్పుడు ఆలయ కార్యనిర్వహణ అధికారి మొండి వైఖరిని వీడాలి అని కోరుతున్నాము.లేని యెడల విగ్రహ ప్రతిష్ఠాపన ను అడ్డుకుంటామని అని గిరిజన లంబాడీల తరుపున హెచ్చరిస్తున్నాము అన్ని జాదవ్ రమేష్ నాయక్ అన్నారు..అలాగే అందులో భాగంగానే మా యొక్క తండా లలో భావ్ సింగ్ అనే పేర్లు కనపడుతాయి.మాకుల క్షేత్రం లో ఉన్న ముల విరాట్ ను భావ్ సింగ్ బావ్ పేరు మీద దర్శించు కుంటున్నారు.కానీ కాల క్రమేణా ఆధిపత్య వర్గాల వారు దాని పేరు ను వేంకటేశ్వర స్వామి పేరు మీద మార్చి మమ్మల్ని మా యొక్క ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తున్నారు.ఇప్పటికి అయిన చూడవచ్చు మాకుల పుణ్య క్షేత్రం లో ముల విరాట్ కి వేంకటేశ్వర స్వామి రూపానికి ఎలాంటి సంబంధం లేదు అనే విషయాన్ని గ్రహించాలి.. అయిన కూడా భావ్ సింగ్ బావ్ ను రూపు మార్చి ,భావ్ సింగ్ బావ్ పేరు ను కనుమరుగు చేసే చర్యను అడ్డుకోవాల్సిన బాధ్యత బంజారాల మీద ఉందన్నారు..


## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే , కలెక్టర్



**నర్సంపేట, మార్చి 31(నినాదం న్యూస్):** నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి,కలెక్టర్ సత్యశారదతో సోమవారం కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు. నియోజకవర్గంలో 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు.కేవలం నియోజకవర్గంలో నెలకు 9 కోట్ల 45 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీవో ఉమారాణి,నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు బానోత్ లక్ష్మన్ నాయక్,వేముల సాంబయ్య గౌడ్, పాలాయి రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

### - ఈద్గా వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన



**మహాదేవపూర్ మార్చి 31, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గత నెల రోజులుగా రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేసిన ముస్లిం సోదరులు ఇదిగా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రత్యేకగా రంజాన్ పర్వదినాన్ని చేసుకున్నామని అన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు నిరసనగా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్నామని వివరించారు. వెంటనే వ క్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని వారు నినాదాలు చేశారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆయా పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణిబాయి, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నపరెడ్డి శ్రీనివాసరెడ్డి,, ఎనమంద్ర వామన్ రావు, గుడాల శ్రీనివాస్, తో పాటు పలు పార్టీల నాయకులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

## దానధర్మాలకు ప్రతీకగా రంజాన్ మాసం

- 1500 మంది పేదలకు 20 నుండి 30 లక్షల నిత్యావసర వస్తువులు పంపిణీ
- మౌలానా అహ్మద్ నద్వి



**కోదాడ, మార్చి 31 (నినాదం న్యూస్):** దానధర్మాలకు ప్రతీక రంజాన్ మాసం అని బాబు చారిటీబుల్ ట్రస్ట్ బాధ్యులు మౌలానా అహ్మద్ నద్వి అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఈద్గాలో ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం 30 రోజులు కోదాడ పట్టణంలో 1500 మంది పేదలకు 20 నుండి 30 లక్షల విలువగల పది రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు ప్రతి ఏడాది నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలిపారు. పేదలకు సహాయం చేయడంతోనే తృప్తి కలుగుతుందన్నారు.

# రంజాన్ ఉపవాస దీక్షలు ఎంతో పవిత్రం

- శాంతి సామరస్యంతో ఘనంగా జరిగిన పండుగ వేడుకలు
- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి31(నినాదం న్యూస్):** రంజాన్ పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చర్లపల్లి, ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పలు నివాసాలకు వెళ్లి ఆయన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నెలరోజులు భక్తి, శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకున్న నియోజకవర్గ ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ, దాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయి. తెలంగాణ భూమి మత సామరస్యానికి మార్గదర్శిగా నిలుస్తోంది. ప్రేమ, శాంతి, సామరస్యంతో ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## అల్వాల్ సర్కిల్లో ఘనంగా రంజాన్ వేడుకలు



**అల్వాల్, మార్చి 31 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ పరిధిలో రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సామరస్యాన్ని శాంతిని పెంపొందించుకునేదుకు ఇలాంటి పండుగలు ఎంతో స్ఫూర్తిదాయకమని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముస్లిం మత పెద్దలు చిన్నారులు ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ సీనియర్ నాయకులు డోలి రమేష్, శోభన్ బాబు, దేవేందర్, ప్రవీణ్, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**జవహర్‌నగర్, మార్చి 31 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈనెల 30వ తేదీ నాడు ఉదయం 6 గంటల సమయంలో బాలాజీ నగర్ వెంకటేశ్వర కాలనీ కమాన్ దగ్గర గుర్తుతెలియని వ్యక్తి సుమారు 30 నుండి 30 సంవత్సరాల గల వ్యక్తి కమాన్ దగ్గర రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో ఒక గుర్తు తెలియని వ్యక్తి పడి ఉండగా చుట్టుపక్కల వారు 100 నెంబర్ కు ఫోన్ చేసి కమాన్ దగ్గర ఒక వ్యక్తి పడి ఉన్నాడని పోలీసులకు సమాచారం తెలుపగా వెంటనే పోలీస్ వారు వచ్చి అతనిని చూసి వెంటనే 108 అంబులెన్స్ పిలిచి ప్రధమ చికిత్స చేయగా అతనికి ఫిట్స్ వచ్చిందని తెలిపారు. వెంటనే ఈ వ్యక్తిని అంబులెన్స్ లో గాంధీ హాస్పిటల్ కు తరలించడం జరిగిన విషయం విధితమే. అతను చికిత్స పొందుతూ ఈరోజు గాంధీ హాస్పిటల్ లో ఉదయం 5 గంటలకు మృతి చెందినట్లుగా గాంధీ హాస్పిటల్ డ్యూటీ డాక్టర్లు తెలిపారు . ఈ సందర్భంగా జవహర్ నగర్ సీఐ సైదయ్య మాట్లాడుతూ ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినచో లేదా ఆచూకీ తెలిసినచో జవహర్ నగర్ పోలీసు వారికి తెలియజేయవలసిందిగా కోరుచున్నామని ఈ వ్యక్తి సమాచారం గురించి నేరుగా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ ని సంప్రదించాలని కోరారు.

## మౌలిక సదుపాయాలు కల్పించండి

- కమిషనర్‌ను కోరిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 31 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్ట్ కాలనీ, మారుతీ ఎలైట్ వాసులకు మౌలిక సదుపాయలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత వారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ల దృష్టికి కాలనీ వాసులు తీసుకువచ్చారు. సోమవారం హనుమంత రెడ్డి తన సహచర నేతలతో కలిసి కాలనీకి వెళ్ళి పరిశీలించి వారి సమస్యపై సానుకూలంగా స్పందించారు. కొలను హనుమంత రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌తో మాట్లాడి సమస్యని త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి ,ఏనుగుల మధుసూదన్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు సభాస్థలి పరిశీలన



**మహేశ్వరం, మార్చి 31 (నినాదం న్యూస్):** ఏప్రిల్ 2న కడ్తాల్ మండలానికి మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు రానున్న సందర్భంలో సోమవారం సరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయిన్ గుట్ట తండాలో సభా స్థలాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు రాకను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నియోజకవర్గం నుండి ప్రతి కార్యకర్త ముందుకు వచ్చి సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి మాజీ సర్పంచులు నరసింహా గౌడ్ యాదయ్య రవీందర్ రెడ్డి హరిచంద్ నాయక్ భాగ్యమ్మ జంగయ్య మాజీ ఎంపిటిసిలు లచ్చి రామ్ నాయక్ ప్రియా రమేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య నాయకులు రామకృష్ణ జంగయ్య శ్రీను అంజి సోమ్లా బాబూజీ రాజేష్ వినోద్ గోపాల్ వెంకటయ్య రాజు పర్వతాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న గురునాథ్ రెడ్డి, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్





**కొడంగల్, మార్చి 31 (నినాదం న్యూస్):** రంజాన్ పండుగ వేడుకలు కొడంగల్ నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేసి, సోమవారం రోజు ఆయా గ్రామాల్లోని ప్రధాన మసీదు లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఖురాన్ పారాయణం చేసి, ఇంటిల్లిపాదికి ఆయురారోగ్యాలు ప్రసాదించమని అల్లాను వేడుకున్నారు. షిర్ కుమ్మ, డ్రైఫ్రుడ్, బిర్యానీ వంటి వంటకాలతో ప్రతి ఇల్లు ఘుమఘుమలాడింది.

**రంజాన్ వేడుకల్లో పాల్గొన్న గురునాథ్ రెడ్డి..**

కొడంగల్ పట్టణం లోనీ మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలకు రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్ గురునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ముస్లిం మైనారిటీలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనారిటీ లు గురునాథ్ రెడ్డిని సత్కరించారు. ఈకార్యక్రమంలో ముస్లిం మైనారిటీల నాయకులు ఎస్ ఎం. గౌసన్,యూసఫ్, నయ్యుం పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన రంజాన్ ప్రార్థనలు





- సహకరించిన పోలీస్ అధికారులకు ధన్యవాదాలు
- జేఎంసి ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్

**జవహర్‌నగర్, మార్చి 31 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆయా ఈద్గాలలో రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగాయి. కార్పొరేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో గల పాత ఈద్గాలో షేక్ అహ్మద్, వికలాంగుల కాలనీలో గల నయా ఈద్గాలో సయ్యద్ ముబాసిర్ అలియాస్ అబ్బు, ఫయాజ్ ఖాన్ సయ్యద్ ఎండి మౌలానా ఖాద్రి ఎండి అత్తర్ మన్ను, అంబేద్కర్ నగర్ ఈద్గాలలో ఎండి ఉమర్ షరీఫ్, నూరుద్దీన్ అలియాస్ అక్రమ్ మల్కారం ఈద్గాలో ఎండి షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఫరానగర్ ఈద్గాలో ఎండి కరం ఖాన్, అరుంధతి నగర్ ఈద్గాలో షేక్ సుల్తాన్, వైయస్సార్ నగర్ డంపింగ్ యార్డ్ పరిధిలోని ఈద్గాలో ఎండి జావేద్ ఆధ్వర్యంలో ప్రార్థనలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. అల్లా ఆజ్ఞలను తప్పకుండా అనుసరించాలని శాంతియుతమైన ప్రేమతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని అల్లా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రజలు ప్రార్థించారు. జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి ఎం డి పాషామియా, టీ. కాలేశా సోమవారం రోజు పంపించిన ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ ప్రార్థనలు సజావుగా ప్రశాంతంగా జరిగాయని అల్లా ఆజ్ఞ అందరూ తప్పకుండా అనుసరించాలని శాంతియుతమైన వాతావరణంలో ప్రేమతో అందరూ ఒకరికి ఒకరు సహకరించుకోవాలని, అల్లా చెప్పిన మార్గంలో పయనించాలని, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎండి పాషా మియా మాట్లాడుతూ జవహర్ నగర్ లో కనీవిని ఎరగని రీతిలో అత్యంత వైభవోపేతంగా ఈద్గాలలో ప్రార్థనలు జరిగాయని జవహర్ నగర్ ప్రజలపై ఆ అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఎలాంటి గందరగోళం లేకుండా ప్రశాంతంగా ప్రార్థనలు ముగియడానికి సహకరించిన పోలీస్ అధికారులకు జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ శాలువాలతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 31 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ రంజాన్ జరిగిన రంజాన్ వేడుకలకు చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కులను హనుమంత రెడ్డి స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి ప్రత్యేక పార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**అల్వాల్, మార్చి 31 (నినాదం న్యూస్):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో ఈనెల 27న దొంగతనం జరిగిన కేసును పోలీసులు చేదించారు. తాళం పగలగొట్టి ఎత్తుకెళ్లిన 9 లక్షల రూపాయల విలువ గల 12-3 తులాల బంగారం. ద్విచక్ర వాహనం, ఒక సుత్తి. వారి నుండి స్వాధీనం చేసుకున్నట్లు పేట్ బషీర్బాగ్ ఏసిపి రాములు అల్వాల్ పోలీస్ స్టేషన్లో పత్రికా విలేకరుల సమావేశంలో ఏసిపి రాములు తెలిపారు. నిందితులు కౌశిక్(19) బండారు రవి, (20) లను అరెస్టు చేసినట్లు ఎసిపి రాములు తెలిపారు. దొంగతనం సిసి కెమెరాల ద్వారానే గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి ఇంటి దగ్గర కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు మంచిదని ఆయన అన్నారు. దీనివల్ల కాలనీలలో ఇలాంటి సంఘటన జరిగినాను గుర్తించడం సులభతరమని ఆయన అన్నారు. ఈ కేసును సహకరించిన సిబ్బందికి అభినందించారు. అల్వాల్ఎస్ హెచ్ ఓ రాహుల్ దేవ్ ,డి ఐ తిమ్మప్ప, సిసిఎస్ ఎస్ఐ డల్ నాయుడు, జీవన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మోహన్ ,నాయక్, సుధాకర్, రమాకాంత్, గౌస్, విద్యాకర్ పాల్గొన్నారు.



## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం



**కొడంగల్, మార్చి 31 (నినాదం న్యూస్):** ముస్లింల పవిత్ర మాసం రంజాన్ పండుగ వేడుకల్లో కొడంగల్ మాజీఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి పాల్గొని ముస్లిం మైనారిటీలకు శుభాకాంక్షలు తెలిపారు. కొడంగల్ పట్టణంలోని బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖేసర్ నివాసంలో జరిగిన వేడుకల్లో సోమవారం ఆయన తమ పార్టీ నాయకులతో కలిసి వెళ్ళి ఆతిథ్యం స్వీకరించారు. ముస్లిం మైనారిటీ ప్రజలు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, అల్లా ఆశీస్సులు ముస్లిం మైనారిటీలకు తోడుగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు కోట్ల యాదగిరి, మధుసూధన్ యాదవ్, మహేందర్ రెడ్డి, శేరినారాయణ రెడ్డి, దేశ్యనాయక్, సోంనాథ్, జాహిద్, అమన్, కెటిఆర్ సోషల్ మీడియా ఇన్ఛార్జీ మహమ్మద్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి31,(నినాదం న్యూస్):** డీడీఎల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజక వర్గం నాచారం ప్రధాన రహదారిలో ఉచిత అంబలి కేంద్రం ఏర్పాటు చేశారు. సేవా శిబిరాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్ నివాసంలో రంజాన్ వేడుకలు

- సీఐ నరసింహ, డిఐ అంజయ్యతో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ శేషగిరి



**కుత్బుల్లాపూర్, మార్చి 31 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో నవాబు ఇంట్లో జరిగిన రంజాన్ పండుగ వేడుకలకు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిఐ నరసింహ, డిఐ అంజయ్య తో కలిసి విందు ఆరగించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక ప్రార్థనలు అనంతరం విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంజన్ గౌడ్, హాసన్ ఖాన్, సతీష్, రవికాంత్, ఆంజనేయులు, సింగారం మల్లేష్, తారా సింగ్, బాల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, పత్తి శ్రీను, గోపాలకృష్ణ, రాజేందర్ రెడ్డి, లాల్ మహమ్మద్, తిరుపతి యాదవ్, చందు ముదిరాజ్, భరత్ కుమార్, అబ్బు బాయ్, రెహమాన్, రవి, మహేష్, శివ నాయక్, భాస్కర్, సంతోష్, జాఫర్, ముస్లిం సోదరులు వివిధ కాలనీల బస్తీల నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, మార్చ్ 31 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారావు 125 డివిజన్ కేంద్రం లో ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ముస్లిం సోదరుల ఇంటికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి విందు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్ , దండే రాజు, మరలింగ , పవన్ , మహేష్ గౌడ్ , సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శంగా నిలుస్తున్న జయసేన అసోసియేషన్

**చేవెళ్ల, మార్చి 31(నినాదం న్యూస్):** సమాజానికి ఏదైనా ఒకటి చేయాలనే తపన..ప్రత్యేకత చాటాలనే దృక్పదం ఉన్న యువజనులంతా ఏకమయ్యారు. చేయి చేయి కలిపి జయసేన యూత్ అసోసియేషన్ ను స్థాపించారు. 17ఏళ్లుగా అందరూ కలసి మెలసి ఉంటూ కష్టసుఖాల్లో తోడుంటూ సేవా కార్యక్రమాలతో ముందుకు నడుస్తున్నారు. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామానికి చెందిన జయసేన యూత్ అసోసియేషన్. సోమవారం జయసేన యూత్ అసోసియేషన్ వారు రెండు జట్లుగా ఏర్పడి క్రికెట్ టోర్నీ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ టోర్నీలో జయసేన బీ టీం గెలుపొంది ట్రోపిని ముద్దాడింది. అనంతరం క్రిడల్లో ఓటమి లేని విజాయాలుండవని అందరూ కలిసి కట్టుగా ఒకరికి ఒకరూ శుభాకాంక్షలు చాటుకుని స్నేహభావాన్ని కనబర్చారు.



## మల్లన్న జాతరలో పాల్గొన్న మాణిక్‌యాదవ్



**జిన్నారం/పటాన్‌చెరు, మార్చి 31 (నినాదం న్యూస్):** పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారం మండలంలోని హిమాన్‌నగర్ మల్లన్న జాతర, మాదారం మల్లన్న జాతరలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కోలన్ బల్ రెడ్డి , కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో పటాన్‌చెరు బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ , కోలన్ బల్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్ పాల్గొనడంతో ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి , శివరాజ్, జనార్దన్, ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అదిరామకృష్ణ, పరమేష్ రెడ్డి, శాంతవర్మ రెడ్డి, నారాయణ, మహేష్ యాదవ్, గొల్ల కృష్ణ, గణేష్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ జాతర సందర్భంగా భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించబడింది.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**రంగారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

**చేవెళ్ల, మార్చి 31(నినాదం న్యూస్):** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని రంగారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకొని షాబాద్ మండల పరిధిలోని పలు మసీదులు ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలకు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయల సంస్థల చైర్మన్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగను హిందూ ముస్లింలు మతసామరస్యంగా జరుపుకుంటారని, పవిత్రత, త్యాగం, శాంతి సామాన్యత్వానికి ప్రత్యేక అన్నారు. ఈ పండుగను ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లు భవనాల శాఖ ఎస్సి ని కలిసిన టిఎన్జీవో సంఘం నాయకులు

**కరీంనగర్, మార్చి 31(నినాదం న్యూస్)**



రోడ్లు భవనాల శాఖ క్వాలిటీ కంట్రోల్ రూరల్ రోడ్స్ చీఫ్ ఇంజనీర్ గా అదనపు పదవీ బాధ్యతలు చేపట్టిన రోడ్లు భవనాల శాఖ కరీంనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బీ.లక్ష్మణ్ ని హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ అండ్ చీఫ్ ఆఫీస్ చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు రాజేష్ భరద్వాజ్, ఆఫీస్ సూపరింటెండెంట్ మారోజు రఘు, టీఎన్జీవోల సంఘం ఉపాధ్యక్షులు నకీర్తి కరుణాకర్, టెక్నికల్ ఆఫీసర్ వంగూరి ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ పిన్ రెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఏఎస్ఐ వీరయ్యను ఘనంగా సన్మానించిన సిసిఎస్ పోలీసులు



**కరీంనగర్, మార్చి 31(నినాదం న్యూస్)**

కరీంనగర్ కమీషనర్ లోని సిసిఎస్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్ఐ వీరయ్యను సిసిఎస్ అధికారులు మరియు తోటి ఉద్యోగులు సోమవారంనాడు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పదవి విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబంతో సమయం గడపాలన్నారు. సిసిఎస్ ఏసిపి కాశయ్య, ఏఎస్ఐ వీరయ్యకు పూలమాలవేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్సైలు శేఖర్,నాగరాజులతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి



**జమ్మికుంట, మార్చి 31 (నినాదం న్యూస్):**

అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ను రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల నాలుగు నుండి 16వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ను సోమవారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంతో పాటు చిన్న రథం, పెద్ద రథం, నాగవెల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

**బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**ఆలయ ఈవో కందుల సుధాకర్....**

శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తుల కొరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ ఈవో కందుల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని స్వామివారి కల్యాణానికి మంత్రి ని ఆహ్వానించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉత్సవాలకు హాజరయ్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

### రాధాస్వామి సత్సంగ్ ఆధ్వర్యంలో సంత్ సమ్మేళనం

**జమ్మికుంట, మార్చి 31 (నినాదం న్యూస్)**



రాదాస్వామి సత్సంగం, జమ్మికుంట శాఖ 30వ సంత్ సమ్మేళన కార్యక్రమము సోమవారం రోజున రాధాస్వామి సత్సంగ మందిరములో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యులు రామకృష్ణ, సత్యనారాయణ, మోహన్ సింగ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ మహారాజ్ జయంతి సంద ర్భంగా జమ్మికుంట లోని రాధాస్వామీ సత్సంగ మందిరంలో సంత్ సమ్మేళనము ఏర్పాటు చేయడం జరిగిందనీ.. ప్రతి ఒక్కరు నిత్యం రాధాస్వామి, నామ స్మరణ చేయాలని సూచించారు. అందరూ సన్మార్గంలో నడిచి ఇతరులకు ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమములో రాధాస్వామి సత్యంగ కమిటి సభ్యులు రావకంటి సురేందర్, కరంకొండ ఆంజనేయులు, రాజవీరు రాధాక్రిష్ణ, సరోజన, శ్రీదేవి. సారంగపాణి తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గోన్నారు.

## రంజాన్ ఏర్పాట్లను పరిశీంచిన పురుమల్ల

కరీంనగర్, మార్చి 31(నినాదం న్యూస్) :

ముస్లీం సోదర, సోదరీమణులందరు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే రంజాన్ పండుగలో భాగంగా.రంజాన్ వేడుకలు జరుపుకునే వేదిక అయిన సలేహ్ నగర్ ఈద్గా వద్దా... ఏర్పాట్లను స్వయంగా పరిశీంచిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఎందరో ముస్లీం సోదరులు రంజాన్ వేడుకల్లో పాల్గొంటారు. వారికి ఎలాంటి.. సమస్యలు రాకుండా. ఎండ తీవ్రతలు పెరిగినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏర్పాట్లు కూడా చేయాలని అలాగే. ఎలాంటి గొడవలకు తావు లేకుండా చూసుకోవాలని ఆ కార్యక్రమాన్ని నిర్వహించబోయే యాజమాన్యానికి తెలియజేశారు.



# నగర ప్రజల గొంతెండుతోంది

### తాగునీటి సమస్య తీర్చండి : ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్, మార్చి 31(నినాదం న్యూస్):**

గత పదేళ్ల కాలంలో కరీంనగర్లో ఎలాంటి త్రాగునీటికి ఇబ్బందులు పడలేదు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం జీవో నెంబర్ 885 ద్వారా ఎల్ఎండిలో ఎప్పుడు 13 టీఎంసీల నీరు ఉండేటట్టు చర్యలు తీసుకున్నారు – తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం ద్వారా కరీంనగరే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలు త్రాగునీటికి సాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉన్నారు. వచ్చే వారం రోజుల్లో గా ఎల్ఎండిలో నీరు నింపకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమాయత్తం చేసి ధర్నా నిర్వహిస్తాము.. రాబోవు మూడు నెలల్లో కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉన్నందున పరిష్కారం చూపాలని నేడు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి లోయర్ మానేరు డ్యామ్ ను సందర్శించిన మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్. ఈ సందర్భంగా డ్యామ్ కు చేరుకున్న ఎమ్మెల్యే మొదటగా డ్యామ్ లోని నీటిమట్టాన్ని పరిశీలించి, అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ పక్షాన కరీంనగర్ నగరానికి త్రాగునీటిని సరఫరా చేసే ఎల్ ఎం డి ని సందర్శించడం జరిగిందని, ఈ ఎల్ ఎం డి ద్వారా కరీంనగర్ నగరానికి త్రాగునీటి సరఫరాతో పాటు, దిగువ ప్రాంతమైన సూర్యాపేట వరకు త్రాగునీరు సాగునీరు అందిస్తుందన్నారు. అంతేకాకుండా కరీంనగర్ చుట్టుపక్కల గల 12 రోజులు గా పంటలు ఎండిపోయాయని అన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రాంతంలో సాగునీటిని వదలక పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం త్రాగునీరు అయిన అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, వాల రమణారావు, మేచినేని అశోక్ రావు, బోనాల శ్రీకాంత్, ఐలేందర్ యాదవ్, కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, దుర్షేడు మాజీ ఉపసర్పంచ్ సుంకిసాల సంపత్ రావు, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుధా మాజీ డైరెక్టర్ నేతి రవి వర్మ, నాయకులు నారదాసు వసంతరావు, వొద్నాల రాజు, గడ్డం ప్రశాంత్రెడ్డి, చల్లోజు శ్రీనివాస్, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకు రాజీవ్ యువ వికాసం

***- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి***

***- జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన - రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క***

**కరీంనగర్, మార్చి 31(నినాదం న్యూస్)**

రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో



రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా నుండి మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, డిటిడిఓ పవన్ కుమార్, డిఆర్డిఓ శ్రీధర్ పాల్గొన్నారు.

## బిజిగిరి షరీఫ్ లో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

### భారీ ఏర్పాట్లు చేసిన ఈద్గా కమిటీ - ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లింలు



**జమ్మికుంట, మార్చి 31 (నినాదం న్యూస్):**

ఆత్మపరిశుద్ధి, పాపప్రక్షాళనం, దానధర్మాచరణము, విశ్వ మానవతా ప్రబోధము, స్నేహ సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా జమ్మికుంట మరియు బిజిగీర్ షరీఫ్ గ్రామంలో దాదాపు వేలాది పైగా ముస్లింలు సోదరులు సోమవారం నాడు ఆనందోత్సాహల మధ్య ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు ఆదివారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్దంగా జరుపుకున్నారు. పండుగా రోజున తయారుచేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్ధనలు నిర్వహించారు. స్థానిక ఈద్గాల వద్ద మత గురువులు మౌలానా మొహమ్మద్ నౌమాన్ హష్మీ గారు చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫిత్ర వస్త్ర దానం తో పాటు షీర్ ఖుర్మా ను పంచారు. ఇతర మతాలకు చెందిన తమ మిత్రులకు, ఇరుగుపొరుగు వారితో పరస్పరం అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పెద్దలు పిల్లలకు ఈది (నగదు రూపంలో బహుమానం) ఇవ్వడం సాంప్రదాయం ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ సందడిగా కనిపించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి గారు, సయ్యద్ సమీర్, ఈద్గా &దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్; దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్ జలీల్ పాల్గొన్నారు



## పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి

### మండలంలో పలు గ్రామ శాఖ అధ్యక్షులనియామకం - పెద్ది కుమార్ ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు

**జమ్మికుంట, మార్చి 31 (నినాదం న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా డీసీసీ అధ్యక్షుడు కవ్వంపెల్లి సత్యనారాయణ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు సోమవారం ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన గ్రామ శాఖ అధ్యక్షులకు నియామక పత్రాలను అందించినట్లు మండలాధ్యక్షుడు పెద్ది కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.అందులో భాగంగా గ్రామ శాఖల అధ్యక్షులుగా వంతడుపుల – మ్యాడదా తిరుపతి రెడ్డి, రాచపల్లి– మూడెత్తుల మల్లేష్, టేకుర్తి – తోడేటి కిషన్, చిన్నకోమటి పల్లి – మూడెడ్ల రమేష్, సిరిసేడు – భోగం సాయి కుమార్, పాతర్లపెల్లి – బైరెడ్డి కొండాల్ రెడ్డి, మల్యాల – గురుకుంట్ల స్వామి, లక్ష్మాజిపల్లి – బండి మల్లయ్య, కనగర్తి – మిట్ట మోహన్ రావు, శ్రీరాములపల్లి – మేకల సురేష్, ఇల్లందకుంట – మీస రాజయ్యలకు నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ, ప్రజలకు అభివృద్ధి పథకాలను, పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో వివరించి ప్రజలకు పార్టీ పక్షాన మరింత చేరువ అయ్యేందుకు గ్రామ కమిటీలను నియమించడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ తెలిపారు. ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఒక ప్రక్క అభివృద్ధి, మరో పక్క సంక్షేమం ప్రజలకు అందిస్తూ దేశానికీ స్ఫూర్తిగా నిలుస్తుందని, గత కెసీఆర్ ప్రభుత్వం రాష్ట్రం మీద మోపిన అధిక అప్పుల భారాన్ని చాకచక్యంతో ఛేదిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగు పరుస్తూ ఏకకాలంలో రైతాంగానికి 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తుల్ని చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సకాలంలో రైతు భరోసా, వడ్ల బోనస్ లాంటి పథకాలను అమలు చేసి రైతాంగానికి గొప్పగా అండగా నిలిచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది, గతంలో ఒక్క నోటిఫికేషన్ కూడా సరిగ్గా నిర్వహించలేని అసమర్థ కెసీఆర్



ప్రభుత్వ విధానాల నుంచి విముక్తి చేసి సంవత్సర కాలంలో లోనే 55వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిది, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తూ మహిళకు ఆర్థికంగా ఉపశమనం కల్పించిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిది, 500 లకే వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు భారీ స్థాయిలో పెంపు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ లాంటి అనేక గొప్ప పథకాలను అమలు చేస్తుందని ఈ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించి ప్రతి కుట్రలను చేద్దిస్తామని శపథం చేస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెద్ది శివ కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు మారపల్లి ప్రశాంత్,ఎక్కటి సంజీవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గైకోటి రాజు, గూడెపు ఓదేలు, మానసాని రవి, కోడం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మండల వాసికి ఉగాది పురస్కారం

**ఉగాది పురస్కారాన్ని అందుకున్న రాష్ట్ర అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యుడు**

**వెల్గటూర్,మార్చి31(నినాదం న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యులు, వెల్గటూర్ మండలం లోని ముత్తు నూర్ గ్రామానికి చెందిన వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులైన జక్కాపురం నారాయణ స్వామి ఉగాది పురస్కా రాల్లో బాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఉగాది పండుగను పురస్కరించు కొని ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 45 మంది అర్చకులను ఎంపిక చేసి ఉగాది పురస్కారాలను ప్రభుత్వం తరపున అందజేశారు. ఉగాది పురస్కారాలకు ఎంపికైన అర్చకులకు ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ దేవదాయ ధర్మదాయ శాఖ నుండి రూ.10వేలు నగదు పురస్కారాన్ని అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఉగాది పురస్కారాల్లో అవకాశం కల్పించిన మంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, అర్చక జేఏసి అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ,ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్ అసిస్టెంట్ కమీషనర్ కృష్ణవేణికి జక్కా పురం నారాయణ స్వామి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాములోరి సేవలో చందుపట్ల కీర్తి రెడ్డి



**జమ్మికుంట, మార్చి 31 (నినాదం న్యూస్):**

విశ్వావస నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి. సోమవారం రాములోరి దర్శనానికి వచ్చిన వారికీ సాధార స్వాగతం తెలిపి శాలువాతో సత్కరించటం స్థానిక బిజెపి నేతలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భద్రాచలం తరువాత అంత పేరు ప్రసిద్ధిగాంచిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని కొత్త సంవత్సరంలో దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఆలయంలో ఉన్నంతసేపు ప్రత్యేక అనుభూతి కలిగిందని వారు తెలిపారు. ఆలయ అర్చకులు వారికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించారని ఆలయ అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం నిధులు సమకూర్చడంలో ఎప్పుడు ముందు వరుస లో ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, కొత్త శ్రీనివాస్, కంకణాల రవీందర్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, మట్ట పవన్ రెడ్డి, కొక్కుల దేవేందర్, కమ్మగోని అజయ్, నర్రా మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం



**కరీంనగర్, మార్చి 31(నినాదం న్యూస్):**

రంజాన్ పండగ సందర్భంగా కరీంనగర్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.కరీంనగర్ లో వారి స్నేహితులు సయ్యద్ షా ఖాజా మొహినుద్దీన్ ఖాద్రి, షాస మొల్ల నివాసానికి వెళ్ళి ఉత్సాహంగా గడి పారు. వారికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ సంద ర్భంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ ఇంటికి వెళ్లి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలి పారు. మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ మోసిన్ నివాసానికి వెళ్ళారు. వారికి కుటుంబ సభ్యులకు స్వీట్స్ తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

### వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో

## బ్రాహ్మణులకు ఘన సన్మానం

- పండగ సందర్భంగా పేదలకు నూతన వస్త్రాల పంపిణీ
- వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు స్వామి శెట్టి అఖిలాండం



**జమ్మికుంట, మార్చి 31 (నినాదం న్యూస్) :**

ఉగాది పండుగను పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వేద పండితులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు స్వామి శెట్టి అఖిలాండం నూక సంధ్యారాణి, కోశాధికారి దోమ కుంట్ల జ్యోతి, మాట్లాడుతూ, వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాలతో ఉగాది పండుగను పురస్కరించుకొని వేద బ్రాహ్మణులను సన్మానించడం జరిగిందని అనంతరం ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆలయంలోని భక్తులకు వారి వారి రాశుల ఫలితాలను ఆదాయ వ్యవహాలను బ్రాహ్మణులు వివరించారు. ఈ సంవత్సరం అన్ని రాశుల వారికి మిశ్రమ ఫలితాలు ఉంటాయని కష్టపడి పనిచేసి మంచి ఫలితాలను పొందవచ్చని సనాతన ధర్మాన్ని కాపాడితే ఆ భగవంతుడు మనల్ని కాపాడతారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం వనిత క్లబ్ సభ్యులు నిరుపేద కుటుం బాల చెందిన వారికి నూతన వస్త్రాలను అందించారు. కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ పూర్వ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పలువురు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రకృతి అందించిన ఆరోగ్య ప్రదాయిని మందార

## ఈ పువ్వుల్లో అడుగడుగునా ఔషధ గుణాలు

### షుగర్, కొలెస్ట్రాల్ సమస్యలకు..



ఒంటి రెక్క ఎర్ర మందారం పువ్వులలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆరోగ్యానికి ఈ పువ్వులు ఎంతో మేలు చేస్తాయి. మందారాలనే హైబిస్కస్ అని కూడా ఇంగ్లిష్‌లో పిలుస్తారు. మందార పువ్వులను కొందరు ఇతర పదార్థాలతో కలిపి తింటారు. ఈ పువ్వులను పలు ఔషధాల తయారీలలో, సౌందర్య సాధన ఉత్పత్తులలోనూ వాడుతారు. మనం ఆరోగ్యంగా ఉండేందుకు మందార ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. మందార పువ్వులను యునాని మందుల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ పువ్వులు లేదా ఆకులతో డికాషన్ తయారు చేసి తాగితే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి ఈ పువ్వులు ఎంతో మేలు చేస్తాయి.

మందార చెట్లు సహజంగానే మన అందరి ఇళ్లలోనూ ఉంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దాదాపుగా ప్రతి ఇంట్లోనూ మందార మొక్క ఉంటుంది. ఇవి రంగు రంగుల పూలను పూస్తాయి. అయితే ఎరుపు రంగు రకానికి చెందిన ఒంటి రెక్క మందార పువ్వుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ పువ్వులను ఎండబెట్టి వాటిని నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. అలాగే మందార ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అంది స్తాయి. మందార చెట్టు ఎల్లప్పుడూ పూలను పూస్తూనే ఉంటుంది. దీనికి పెద్దగా పోషణ కూడా అవసరం లేదు. తరచూ కొన్ని నీళ్లను పోస్తే చాలు, చెట్టు చక్కగా పెరుగుతుంది. ఈ చెట్లు మనకు ప్రతి సీజన్‌లోనూ పచ్చగానే కనిపిస్తుంటాయి. మందార పువ్వులను చూడగానే మనస్సుకు ఎంతో ఆహ్లాదం కలుగుతుంది. మనస్సుకు ప్రశాంతత లభిస్తుంది. ఈ చెట్లను కుండీల్లో కూడా పెంచవచ్చు.

### రోగ నిరోధక శక్తికి..



మందార పువ్వులలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో రక్తపోటు తగ్గుతుంది. హైబీపీ అదుపులో ఉంటుంది. మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధులు ఉన్నవారు, గొంతు సమస్యలు ఉన్నవారు మందార పువ్వులను ఔషధంగా ఉపయోగించవచ్చు. దీంతో ఆయా వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుంది. మందార పువ్వుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఈ పువ్వుల్లో క్యాల్షియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది ఎముకలను బలంగా మారుస్తుంది. దంతాలు దృఢంగా ఉండేలా చేస్తుంది.

### గుండె ఆరోగ్యానికి..



మందార పువ్వుల్లో పీచు అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీర్ణక్రియ మెరుగు పడేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం ఉన్నవారు ఈ పువ్వులతో తయారు చేసిన టీని తాగితే ఎంతో మేలు జరుగుతుంది. ఆయా సమస్యలు తగ్గిపోతాయి. మందార పువ్వుల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. ఈ పువ్వుల్లో నైట్రోజన్, ఫాస్పరస్, టెటరిక్ యాసిడ్, ఆక్సిలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. మందార పువ్వుల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. మందార పువ్వులతో టీ తయారు చేసి తాగవచ్చు. లేదా ఈ పువ్వులను పొడిగా చేసి మీరు రోజూ తినే పదార్థాలపై చల్లి తినవచ్చు. ఇలా ఏ రకంగా తీసుకున్నా కూడా మందార పువ్వులతో అనేక లాభాలను పొందవచ్చు.

# ఉప్పు అవసరమే.. కానీ..?

## మోతాదుకు మించితే తీవ్రమైన నష్టాలే

ఒకప్పుడు కేవలం నగరాల్లో మాత్రమే పాశ్చాత్య తరహాలో ప్రజల జీవనశైలి ఉండేది. కానీ ఇప్పుడది పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు కూడా వ్యాపించింది. దీంతో ఆయా ప్రాంతాల్లోనూ ప్యాకేజ్డ్ ఆహారాలు, ప్రాసెస్ చేయబడిన ఆహారాలను, రెడీమేడ్‌గా లభించే ఆహారాలను చాలా మంది తింటున్నారు. అయితే ఈ తరహా ఆహారాల్లో సోడియం అధిక మోతాదులో ఉంటుంది. ఉప్పు అధికంగా ఉండడం వల్ల సోడియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇలాంటి ఆహారాలను తరచూ తింటే శరీరంలో సోడియం స్థాయిలు పెరిగిపోతాయి. ఇది కిడ్నీలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని జాతీయ పోషకాహార సంస్థ సైతం చెబుతోంది. ఇందుకు ఉప్పే కారణమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆయా ఆహారాల్లో అధిక మొత్తంలో ఉండే ఉప్పు అనేక అనారోగ్యాలకు కారణం అవుతుందని వారు చెబుతున్నారు.

**అధికంగానే తింటున్నారు..**

సాధారణంగా ఒక వ్యక్తి రోజుకు కేవలం 5 గ్రాముల ఉప్పును మాత్రమే తినాలి. కానీ సర్వేలు చెబుతున్న గణాంకాల ప్రకారం ఒక వ్యక్తి సరాసరిగా 6 గ్రాముల కన్నా అధికంగానే ఉప్పును రోజూ తింటున్నట్లు తేలింది. అందువల్లే భారతీయుల్లో చాలా మందికి గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు వస్తున్నాయని అంటున్నారు. కనుక ఆహారంలో రోజువారిగా తీసుకునే ఉప్పు మోతాదును తగ్గించాల్సి ఉంటుంది. ఉప్పును అధికంగా తీసుకుంటే శరీరంలో సోడియం స్థాయిలు పెరుగుతాయి. దీంతో సోడియంను బయటకు పంపించేందుకు కిడ్నీలు ఎక్కువగా శ్రమించాల్సి వస్తుంది. ఇది దీర్ఘకాలంలో కిడ్నీలపై భారం పడేలా చేస్తుంది. దీంతో కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఉప్పును మోతాదులోనే తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మోతాదు కన్నా తక్కువగా తిన్నా వచ్చే నష్టమేమీ ఉండదని అంటున్నారు.

**ఉప్పు అవసరమే.. కానీ..?**

ఉప్పును తినడం ఆరోగ్యానికి అవసరమే. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరంలో ద్రవాలను నియంత్రిస్తుంది. కండరాలు సంకోచం, వ్యాకోచం చెందేందుకు కూడా ఉప్పు అవసరమే. ఉప్పులో ఉండే అయోడిన్ థైరాయిడ్ గ్రంథి పనితీరుకు సహాయం చేస్తుంది. అయోడిన్ లోపం ఉంటే హైపో లేదా హైపర్ థైరాయిడ్ సమస్యలు వస్తాయి. అలాగే శరీరంలో సోడియం స్థాయిలు తగ్గితే లో బీపీ వస్తుంది. దీంతో రక్త ప్రసరణ తగ్గిపోతుంది. కనుక ఉప్పు మన శరీరానికి అవసరమే. కానీ దీన్ని మోతాదులోనే తినాలి. ఉప్పును అధికంగా తింటే మనకు వచ్చే మొదటి సమస్య.. హైబీపీ. ఈ సమస్య ఉన్నవారు కచ్చితంగా ఉప్పును తగ్గించాలి. బీపీ పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు



ఉప్పును మానేస్తేనే మంచిది. అలాగే ఉప్పును అధికంగా తీసుకుంటే కిడ్నీలపై భారం పడుతుంది. దీంతో పాదాలు, అర చేతుల్లో వాపులు వస్తాయి. ఇది కిడ్నీల ఫెయిల్యూర్‌కు మొదటి సంకేతం.

**రోజుకు ఎంత మోతాదులో తినాలి..?**

ఈ సూచనలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే అలర్ట్ అవ్వాలి. రోజువారిగా ఆహారంలో తీసుకునే ఉప్పు పరిమాణాన్ని గణనీయంగా తగ్గించాలి. ప్యాక్ చేయబడిన, ప్రాసెస్ చేయబడిన ఆహారాలను తినకూడదు. బయట ఫాస్ట్ ఫుడ్‌లు, బేకరీ ఆహారాలు, చిరుతిళ్లను తినకూడదు. ఈ విధంగా డైట్‌ను పాటిస్తే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఉప్పును అధికంగా తింటే హైబీపీ వచ్చి ఆ ప్రభావం గుండెపై కూడా పడుతుంది. ఇది దీర్ఘకాలంలో గుండె జబ్బులు లేదా హార్ట్ ఎటాక్‌ను కలగజేస్తుంది. కనుక ఉప్పు మన శరీరానికి చేసే హాని అంతా ఇంతా కాదు. దీన్ని మోతాదులో తింటేనే ఆరోగ్యంగా ఉండగలమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఆరోగ్యవంతమైన వ్యక్తులు అయితే రోజుకు 5 గ్రాముల కన్నా తక్కువగానే ఉప్పును తినాలి. ఆరోగ్య సమస్యలు ఉంటే రోజుకు 2 లేదా 3 గ్రాముల మేర ఉప్పును తింటే చాలు.

## మార్కెట్

# ఏప్రిల్‌లో సగం రోజులు బ్యాంకులు బందే..!




ఏప్రిల్‌లో 15 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. ఈ మేరకు ఆర్బీఐ బ్యాంకుల సెలవులకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. ప్రతి నెలా బ్యాంకులకు సెలవులు ఉండే విషయం తెలిసిందే. ఏవైనా ఆర్థిక సంబంధిత పనుల కోసం వెళ్లేవారు ఏయే రోజుల్లో బ్యాంకులు పని చేస్తాయో, సెలవులుంటాయో తెలుసుకోవడం మంచిది. సాధారణ సెలవులతో పాటు పండుగ సెలవులు కలుపుకొని 15 రోజులు సెలవులు ఉండనున్నాయి. అయితే, బ్యాంకులు మూసి ఉన్నా మొబైల్, ఇంటర్‌నెట్ బ్యాంక్, యూపీఐ సర్వీసులు నిరంతరాయంగా పని చేయనున్నాయి. దాంతో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసుకునేందుకు వీలుంటుంది. నగదు విత్‌డ్రా కోసం ఏటీఎంలు అందుబాటులో ఉండనున్నాయి. పలు బ్యాంకులు క్యాష్ డిపాజిట్ కోసం మెషిన్స్ సైతం అందుబాటులో ఉండగా.. వీటితో అకౌంట్‌లో డబ్బులు చేసుకునే అవకాశం ఉంది. కొన్ని సేవల కోసం బ్యాంకులకు వెళ్లే అవసరం ఉంటుంది. అలాంటి సమాచారం సెలవుల గురించి సమాచారం ఉంటే.. ముందస్తుగానే పనులు చేసుకునే వీలుంటుంది.

**ఏప్రిల్‌లో బ్యాంకుల సెలవుల వివరాలు..**

ఏప్రిల్ 1న బ్యాంకుల్లో వార్షిక ఖాతాల సర్దుబాటు కారణంగా సెలవు.
ఏప్రిల్ 5న తెలంగాణలో బాబు జగ్జీవన్ రామ్ పుట్టినరోజు సందర్భంగా
ఏప్రిల్ 6న ఆదివారం బ్యాంకులు బంద్.
ఏప్రిల్ 8న రెండో శనివారం సందర్భంగా హాలీడే.
ఏప్రిల్ 10న మహావీర్ జయంతి సందర్భంగా తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, తమిళనాడు, రాజస్థాన్‌తో పాటు పలు రాష్ట్రాల్లో సెలవులు.
ఏప్రిల్ 13న ఆదివారం సందర్భంగా బ్యాంకుల మూసివేత.
ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి, బిహు, తమిళ సంవత్సరం సందర్భంగా పలు రాష్ట్రాల్లో బ్యాంకులు మూత.
ఏప్రిల్ 15న బెంగాలీ న్యూ ఇయర్ సందర్భంగా అసోం, వెస్ట్ బెంగాల్ సహా పలు బ్యాంకులకు హాలీడే.
ఏప్రిల్ 18న గుడ్‌ఫ్రై డే సందర్భంగా పలు ప్రాంతాల్లో బ్యాంకుల మూసివేత.
ఏప్రిల్ 20న ఆదివారం సందర్భంగా బ్యాంకులు బంద్.
ఏప్రిల్ 21న గరియా పూజ సందర్భంగా త్రిపురలో బ్యాంకులకు సెలవు.
ఏప్రిల్ 26న శనివారం సందర్భంగా సెలవు.
ఏప్రిల్ 27న ఆదివారం సందర్భంగా సెలవు.
ఏప్రిల్ 29న భగవాన్ పరశురామ్ జయంతి సందర్భంగా హిమాచల్ ప్రదేశ్‌లో బ్యాంకుల మూసివేత.
ఏప్రిల్ 30న బసవ జయంతి, అక్షయ తృతీయ సందర్భంగా కర్ణాటకలో బ్యాంకులు బంద్.

# నేటి నుంచి అమలులోకి కొత్త రూల్స్

## క్రెడిట్ కార్డుల నుంచి ఇన్‌కం ట్యాక్స్ వరకు

మార్చి నెల నేటితో ముగియనున్నది. ఏప్రిల్ మాసం మొదలవనున్నాయి. ప్రతి నెలా కొత్తగా రూల్స్ అమలులోకి వస్తుంటాయి. ఈ ఏప్రిల్ ఒకటి నుంచి సైతం బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్, యూపీఐ రూల్స్, గ్యాస్ ధరల్లో మార్పులు సహా కొన్ని నిబంధనలు మారబోతున్నాయి. దాంతో జనాల జేబుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఏప్రిల్ ఒకటి నుంచి మారనున్న రూల్స్ ఏంటో ఒకసారి తెలుసుకుందాం రండి..!

కొత్త ఆదాయపు పన్ను నియమాలలో మార్పులు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ 2025 ప్రసంగంలో కొత్త పన్ను స్లాబ్‌లు, రేటు మార్పులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సవరించిన ఆదాయపు పన్ను నియమాలు ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. కొత్త ఆదాయపు పన్ను నియమాల ప్రకారం.. సంవత్సరానికి రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. జీతం పొందే వ్యక్తులు రూ.75వేల ప్రామాణిక మినహాయింపు ప్రయోజనాన్ని పొందుతారు. దాంతో రూ.12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు.

యూపీఐ రూల్స్ సైతం..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ భద్రతను పెంచడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయి. చాలాకాలంగా పని చేయని బ్యాంకుల యూపీఐ లావాదేవీలను మూసివేయనున్నారు. యూపీఐకి లింక్ చేయబడిన డియాక్టివేట్ అయిన వాటిని దశలవారీగా తొలగించేందుకు ఎన్‌పీసీఐ బ్యాంకులు, ఫోన్‌పే, గూగుల్ పే వంటి యూపీఐ సర్వీస్ ప్రొవైడర్లకు




ఆదేశించింది. యూపీఐకి లింక్ చేసిన మొబైల్ నంబర్ చాలాకాలంగా ఉపయోగించకపోయినట్లయితే ఏప్రిల్ నుంచి నిలిచిపోయే అవకాశం ఉంటుంది.

క్రెడిట్ కార్డు రూల్స్‌లోనూ మార్పులు..

ఏప్రిల్ నుంచి క్రెడిట్ కార్డులకు సంబంధించి రూల్స్ సైతం మారనున్నాయి. పలు బ్యాంకులు ఆయా కార్డుల రివార్డ్ పాయింట్లలో కోత విధించిన విషయం తెలిసిందే. ఎస్‌బీఐ సింప్లిక్లిక్, ఎయిర్ ఇండియా ఎస్‌బీఐ ప్లాటినం కార్డ్ రివార్డు పాయింట్ల రూల్స్ మారాయి. ఎయిర్ ఇండియాతో ఎయిర్‌లైన్ విలీనం తర్వాత యాక్సిస్ బ్యాంక్, విస్తారా క్రెడిట్ కార్డ్ ప్రయోజనాలను సవరిస్తున్నది. ఇవి కొత్త ఆర్థిక సంవత్సరంలో అమల్లోకి వస్తాయి.

ఏకీకృత పెన్షన్ పథకం

ఆగస్టు 2024లో ప్రభుత్వం ప్రారంభించిన ఏకీకృత పెన్షన్ పథకం పాత పెన్షన్ పథకాన్ని భర్తీ చేస్తుంది. ఇది ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తుంది. కొత్త పెన్షన్ పథకానికి సంబంధించిన రూల్స్ మార్పు దాదాపు 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను ప్రభావితం చేయనున్నది. దీని కింద కనీసం 25 సంవత్సరాల సర్వీస్ ఉన్న ఉద్యోగులు గత 12 నెలల సగటు ప్రైమరీ సాలరీలో 50 శాతానికి సమానమైన పెన్షన్ పొందుతారు.

జీఎస్టీ రూల్స్.. మల్టీ ఫాక్టర్ అథెంటికేషన్

ఏప్రిల్ ఒకటి నుంచి జీఎస్టీ రూల్స్ సైతం మారనున్నాయి. పన్ను చెల్లింపుదారుల కోసం సేవల పన్ను పోర్టల్‌లో ఇప్పుడు మల్టీ-ఫాక్టర్ అథెంటికేషన్ ఉంటుంది. ఇది పన్ను చెల్లింపుదారుల భద్రతను మెరుగుపరిచేందుకు ఎంఎఫ్ఏని తీసుకువచ్చింది. 180 రోజుల కంటే ఎక్కువ పాతది కాని ఆధార్ పత్రాలకు మాత్రమే ఈ-వేబిల్లులు రూపొందిస్తారు. దాంతో పాటు, వస్తువులు, సేవల పన్ను నెట్‌వర్క్ వ్యాపారాల కోసం ఈ-ఇన్‌వాయిసింగ్ ప్రక్రియలోనూ మార్పులు చేస్తున్నది. ఏప్రిల్ 1 నుండి రూ.10 కోట్ల కంటే ఎక్కువ.. రూ.100 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారాలు ఇన్‌వాయిస్ జారీ చేసిన తేదీ నుంచి 30 రోజుల్లోపు ఇన్‌వాయిస్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో ఈ-ఇన్‌వాయిస్‌లను అప్‌లోడ్ చేయాలి. ప్రస్తుతం ఈ పరిమితి రూ.100 కోట్లు.. అంతకంటే ఎక్కువ ఉన్న వ్యాపారాలకు మాత్రమే వర్తిస్తుంది.

బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్..

బ్యాంకులు సైతం మినిమం బ్యాలెన్స్ రూల్‌ని మారుస్తున్నాయి. వాస్తవానికి ఖాతా ఉన్న ప్రాంతాన్ని బట్టి కనీస బ్యాలెన్స్‌ని అమలు చేస్తున్నాయి. ప్రాంతాల్లో అధికంగా బ్యాలెన్స్ కాగా.. సెమీ-అర్బన్ ఈ ప్రాంతాలలో మితమైన కనీస బ్యాలెన్స్ అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ కనీస బ్యాలెన్స్ ఉండాలనే నిబంధనలు అమలు కానున్నాయి. కనీస బ్యాలెన్స్ ఖాతాలో ఉంచకపోతే.. జరిమానా చెల్లించే అవకాశం రానున్నది. ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్‌తో పాటు పలు బ్యాంకులు ఏప్రిల్ ఒకటి నుంచి కనీస బ్యాలెన్స్ రూల్స్‌లో మార్పులు చేయనున్నాయి.

గ్యాస్ ధరలు..

ప్రతి నెలా చమురు కంపెనీలు గ్యాస్ ధరలను సవరిస్తుంటాయి. ఈ సారి కూడా ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నది. డొమెస్టిక్, కమర్షియల్ సిలిండర్ ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉంది. మార్చిలోనూ పెట్రోలియం కంపెనీలు ధరలను సవరించిన విషయం తెలిసిందే. దాంతో కమర్షియల్ సిలిండర్ ధర స్వల్పంగా పెరిగింది. సిలిండర్‌కు రూ.6 పెరిగింది. ఫిబ్రవరిలోనూ కంపెనీలు రూ.7 వరకు పెంచాయి.

# మరో ఏడాదిన్నరలో

## రూ.1,00,000 దాటనున్న తులం బంగారం ధర..!



బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామాన్యులకు బంగారం కొనుగోలు అనేది తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ (28.3 గ్రాముల) బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని భోఫా గ్లోబల్ రిసెర్చ్ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం (10 గ్రాముల) బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని భోఫా గ్లోబల్ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది. 2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టుబడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రిటైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గుచూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.

# వొడాఫోన్ ఐడియాలో భారీగా పెరగనున్న కేంద్రం వాటా..!



దేశానికి చెందిన ప్రముఖ టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియాలో వాటా పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. కంపెనీ బకాయిపడిన స్పెక్ట్రమ్ వేలం మొత్తాన్ని తన వాటాగా మార్చుకోనున్నది. స్పెక్ట్రమ్ వేలం బకాయిలకు బదులుగా వొడాఫోన్ ఐడియాలో వాటా తీసుకునేందుకు కేంద్రం అంగీకరించిందని.. రూ..36,950 కోట్ల విలువైన షేర్లను కొత్తగా కొనుగోలు చేయాలని నిర్ణయించుకుందని ఆదివారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ పేర్కొంది. అప్పుల్లో కూరుకుపోయిన వొడాఫోన్ ఐడియాలో 22.6 శాతం వాటాతో కేంద్రం అతిపెద్ద వాటాదారుగా ఉన్నది. కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ సెప్టెంబర్ 2021 సంస్కరణ, టెలికాం రంగానికి సపోర్ట్ ప్యాకేజీకి అనుగుణంగా తాత్కాలిక నిషేధం ముగిసిన తర్వాత తిరిగి చెల్లించాల్సిన వాయిదా వేసిన బకాయిలతో సహా స్పెక్ట్రమ్ వేలం బకాయిలను భారత ప్రభుత్వానికి జారీ చేసే ఈక్విటీ షేర్లుగా మార్చాలని నిర్ణయించింది. ఈక్విటీ షేర్లుగా మార్చాల్సిన మొత్తం రూ.36,950 కోట్లు అని ఫైలింగ్‌లో పేర్కొంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో సహా సంబంధిత అధికారుల నుంచి అవసరమైన ఆర్డర్ జారీ చేసిన తర్వాత 30 రోజుల్లోపు రూ.10 ముఖ విలువ కలిగిన రూ.3,695 కోట్ల ఈక్విటీ షేర్లను రూ.10 ఇష్యూ ధరకు జారీ చేయాలని వోడాఫోన్ ఐడియా ఆదేశించినట్లు తెలిపింది. ఈక్విటీ షేర్లజారీ తర్వాత కంపెనీలో కేంద్ర ప్రభుత్వం వాటా ప్రస్తుతం ఉన్న 22.60 శాతం నుంచి 48.99శాతానికి పెరుగనున్నది. ప్రమోటర్లు కంపెనీపై కార్యాచరణ నియంత్రణను కొనసాగిస్తారని ఫైలింగ్‌లో పేర్కొంది.

## ఒగ్గుకళ తెలంగాణ సంస్కృతిలో ఒక భాగం



**మంథని మార్చి 31 (నినాదం న్యూస్):** ఒగ్గు కళ తెలంగాణ సంస్కృతిలో ఒక భాగమని తెలంగాణ రాష్ట్ర ఒగ్గు పూజార్ల సంక్షేమం ఉపాధ్యక్షుడు కావటి భూమయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వ దినం పురస్కరించుకొని ఒగ్గు కళాకారులను ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు భూమయ్య మాట్లాడుతూ ఒగ్గు కళాకారులను, ఒగ్గు పూజను ఆదరించడం సంతోషకరమైన విషయమని, ఒగ్గు కళా అత్యంత ప్రాచీనమైన కళ అని, భవిష్యత్తులో ఒగ్గు కళను వ్యాపింప చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా సంతోషకరమైన అంశమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. యాదవ ట్రస్ట్ అధ్యక్షులు తిరుపతి యాదవ్, ఒగ్గు పూజార్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి, కొమురవెల్లి దేవస్థానం ఒగ్గు పూజారి మక్కాపల్లి రాజమల్లు యాదవ్, సంఘం సభ్యులు, వేలాల గుడి పూజరీ చీర్ల గట్టయ్య యాదవ్, గాలి ఐలయ్య యాదవ్, నక్క మొగిలి యాదవ్, వేల్పుల మొండయ్య యాదవ్, కావాటి చంద్రమౌళి, సమ్మయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, సంతోష్ యాదవ్, కుక్కల కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని వీర్‌కు ఎంపికైన రాజేష్, అభినవ్‌లకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**సుల్తానాబాద్, మార్చి 31(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమ వారం వాకర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో అగ్నివీర్ ఆర్మీకి ఎం పికైన సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆరే పల్లి కి చెందిన కౌడగాని రాకేష్ , సుల్తానాబాద్ మండలం గట్టే పల్లి కి చెందిన శీలం అభినవ్ లకు శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగిం ది. ఈ కార్యక్రమం లో వాకర్స్ అసోసియేషన్ ప్ర ధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, విశ్వబ్రా హ్మ ణుల సంఘం నాయకుడు కందుకూరి ప్రకాష్ రా వు ( పెద్దన్న ), చొప్పరి సుమన్ తో పాటు వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెడికల్ షాపును ప్రారంభించిన అడ్లూరి



**ధర్మారం మార్చి 31 ( నినాదం న్యూస్) :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బాబా సాయి మెడికల్ షాప్ ను ఈరోజు ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించాడు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ దుకాణంను ఏర్పాటు చేసినందుకు యజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు కాలేశ్వరం నారాయణ దేవి జనార్ధన్ మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ మండల చైర్మన్‌గా తోకల సురేష్



**మంథని టౌన్ మార్చి 31 (నినాదం న్యూస్ ):** జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డా: మహమ్మద్ యాసిన్, రాష్ట్ర చైర్మన్ బద్దిపడగా శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం. పెద్దపల్లి జిల్లా చైర్మన్ చంద్రగిరి వంశి రాజు సోమవారం (ఎన్ హెచ్ ఆర్ సి) జాతీయ మానవ హక్కుల కమిటీ మంథని మండల చైర్మన్ గా తోకల సురేష్ నునియమించారు. జాతీయ మానవ హక్కుల కమిటీ లో స్వచ్ఛందంగా పనిచేసేందుకు ముందుకు వచ్చిన సందర్భంగా సురేష్ ని అభినందిస్తూ మంథని మండలానికి చైర్మన్ గా నియమించినట్లు ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా చైర్మన్ చంద్రగిరి వంశీ రాజు తెలిపారు.ఈ సందర్భంగా తోకల సురేష్ మాట్లాడుతూ నాపైన పెట్టిన ఈ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పూర్తి నమ్మకం తో పని చేస్తాను అన్నాడు. ప్రజలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నాడు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ కి ,రాష్ట్ర చైర్మన్ కి , పెద్దపల్లి జిల్లా చైర్మన్ కి ప్రత్యేక. ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయ రమణరావు



**సుల్తానాబాద్, మార్చి 31(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలో సోమవారం ము స్లిం సోదరులకురంజాన్పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రం జాన్ పండుగ ను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరు పు కోవాలనిపిలుపునిచ్చారు. ఈద్-ఉల్- ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. రంజా న్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యత ను పెంపొది స్తాయని అన్నా రు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రం థాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మాజీ ఎం పీపీ గోపగాని సారయ్య గౌడ్, మాజీ మార్కెట్ చై ర్మన్ సాయిరీ మహేందర్, తోపాటు కాంగ్రెస్ కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సన్మానం చేసిన కాంగ్రెస్ యువ నాయకులు సలీం



**చెన్నూర్ మార్చ్ 30 (నినాదం న్యూస్):** చెన్నూర్ పట్టణానికి చెందిన ముస్లిం యువ నాయకులు సలీం మోయిన్ బ్రదర్స్ రంజాన్ సందర్భంగా ఎమ్మెల్యేకి ఇంటికి పిలవడంతో వెళ్లి ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించిన యువ నాయకులు సలీం ఈ కార్యక్రమంలో మోయిన్ సయ్యద్ ఇమద్ ఖాజీపుర యువకులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- మనలో సోదర భావాన్ని పెంపొందించేలా ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది
- రాష్ట్ర ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 31 (నినాదం న్యూస్)** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, మనలో సోదర భావాన్ని పెంపొందించేలా ఇఫ్తార్ విందు దోహదం చేస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈద్గా లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసిన అనంతరం చిన్నారెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించి ప్రార్ధనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని, ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణ పురోగమించేలా, దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ పర్వ దినం రోజున ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని చిన్నారెడ్డి ముస్లిం సోదరులకు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కమ్మర్ మియా, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కిరణ్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాగి అక్షయ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐపిసి అధ్యక్షుడు నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనిష్, రాగి వేణు, మణిగిల్ల బాల్ రాజు, వేనాచారి, వెంకటేశ్వర్ రెడ్డి, చీర్ల జనార్ధన్, ఆసిఫ్, అబ్దుల్లా, నందిమల్ల సందీప్, జానంపేట నాగరాజు, ముస్లిం సోదరులు, పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం



**సుల్తానాబాద్, మార్చి 31(నినాదం న్యూస్):** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం అని సా మాజికవేత్త బిజెపి నాయకుడు పెద్దపల్లి ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం సుల్తానాబా ద్ మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంపక్కన యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యం లో చలివేంద్రం ను ప్రారంభించడానికి ముఖ్య అతి థిగా సామాజికవేత్త బిజెపి నాయకుడు మిట్ట పల్లి ప్రవీణ్ కుమార్ హాజరై, ప్రారంభించారు.అనంత రం ఆయన మాట్లాడుతూ, వేసవికాలం ఎండ తీ వ్రతను దృష్టిలో పెట్టుకొని సోమవారం సంతకు వ చ్చే రైతులకు,కూరగాయలు కొనుగోలు చేసే మహి ళలకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉం టుంద న్నారు. ప్రజలందరూ చలివేంద్రాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం తు మ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ యువ ఫౌండేషన్ వెన్నెముక లాంటి వాడ ని కొనియాడారు. ప్రతి సోమవారం వారి సహకా రంతో వేసవికాలం ముగిసే వరకు చల్లటి మంచి నీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు కందునూరి కుమార్ , శెట్టి శ్రీనివాస్, వెంకటేశం, మల్లేశం తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## రెడ్డి చెరువు శిఖం భూమి కబ్జా

- పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు
- కాకర్లపల్లి గ్రామ దళితులకు దక్కని భూమి



**మంథని మార్చి 31( నినాదం న్యూస్):** మంథని మండలం కాకర్లపల్లి రెడ్డి చెరువు శిఖం భూమి పూర్తిగా కబ్జాకు గురి అయిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బదిద గణేష్ పేర్కొన్నారు. కాకర్లపల్లి గ్రామ దళితులు తో కలిసి సోమవారం భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి చెరువు శిఖం భూమి కి ఆనుకొని ఉన్న కొంతమంది రైతులు శిఖం భూమి మీద కన్ను వేసి అర్ధరాత్రి దొంగ చాటున ట్రాక్టర్లతో సాగు చేసి దాదాపు చెరువు శిఖం భూమిని మొత్తం కబ్జా చేశారని అన్నారు. గతంలో ప్రభుత్వం కాకర్లపల్లి గ్రామ దళితులకు కొంత ప్రభుత్వ భూమిని దళితులకు ఇచ్చినట్టు రెవెన్యూ రికార్డులో ఉన్నదని పట్టాలు ఇవ్వాలని అనేకమార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన పట్టాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. పక్కన ఉన్న రైతులు యదేచ్ఛగా భూమిని ఆక్రమిస్తే అట్టి అక్రమార్కులపై ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సంబంధిత రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కబ్జాకు గురైన రెడ్డి చెరువు శిఖం భూమిని పరిశీలించి కబ్జా గురైన భూమినీ స్వాధీనం చేసుకొని హద్దులు వెయ్యాలని ఆక్రమించిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా రెవెన్యూ రికార్డులో ఉన్న విధంగా కాకర్లపల్లి గ్రామ దళితులకు భూములు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెడ్డి చెరువు సంరక్షణ కోసం గ్రామస్తులను అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంథని రామ్ చందర్ ,బోసెల్లి శంకర్, బూడిద బానయ్య, బోసెల్లి సది ,మంథని సమ్మయ్య, మంథని సాగర్, బూడిద రవీందర్ , రాంగళ్ళ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## గ్రూప్స్‌లో ర్యాంకులు సాధించిన జక్కుల అరుణ్



**మంథని మార్చి 31 (నినాదం న్యూస్):** మంథని మండలం కాన్సాయిపేట గ్రామానికి చెందిన జక్కుల అరుణ్ కుమార్ ర్యాంకుల పరంపరను కొనసాగిస్తున్నాడు. తాజాగా గ్రూప్ 1లో అరుణ్ కుమార్ రాష్ట్రస్థాయిలో 114వ, మల్టీ జోన్-1 స్థాయిలో 64వ ర్యాంక్ ను సాధించాడు. 2018లో ట్రిపుల్ ఐటీ జబర్ పూర్ లో బీ టెక్(సీఈసీ) పూర్తి చేశాడు. అప్పటినుంచి హైదరాబాద్, ఢిల్లీ లో ఉంటూ సివిల్స్ కు ప్రిపేర్ అయ్యాడు. మూడుసార్లు సివిల్స్ కు అటెంప్ట్ చేశాడు. 2022లో గ్రూప్ 1 నోటిఫికేషన్ రావడంతో అప్పటినుంచి ప్రిపేర్ అయ్యాడు. గ్రూప్ 2లో రాష్ట్రస్థాయిలో 35వ ర్యాంక్, గ్రూప్ 3 లో రాష్ట్రస్థాయిలో 81వ ర్యాంక్ సాధించాడు. అరుణ్ కుమార్ తండ్రి లక్ష్మీనారాయణ కమాన్పూర్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ లో ప్రధానో పాధ్యాయుడిగా పని చేస్తుండగా, తల్లి మల్లేశ్వరి మంథని మండలం భట్టుపల్లిలో అంగన్ వాడీ టీచర్ గా పని చేస్తున్నారు. అరుణ్ కుమార్ గ్రూప్స లో సత్తా చాటడం పట్ల తల్లిదండ్రులు బంధువులు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ఠాపనకు మాజీ మంత్రికి ఆహ్వానం



**వనపర్తి ప్రతినిధి, మార్చి 31 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా ఏదుల మండలం చెన్నారం గ్రామంలో ఏప్రిల్ 11,12,13,14 తేదీల్లో యాదవు లచే శ్రీ చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని వనపర్తి లోని ఆయన నివాసంలో చెన్నారం గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానం పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారం మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ యంపిటిసి రాజురెడ్డి, శ్రీ చౌడేశ్వరి మహోత్సవ యాదవ నిర్వహన కమిటీ నాయకులు గంగనమోని చిన్న రాములు, బతుల ఆశన్న, పూదురు బాలయ్య, పూదురు బాల్ చిన్నయ్య, పూదురు మహేష్, బత్తుల మల్లయ్య, బత్తుల మద్దిలేటి బత్తుల సంజీవ్, అప్పల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## రైస్ మిల్లులో గంజాయి మొక్కల పెంపకం





- అందుబాటులో లేని మిల్లు యజమాని
- గంజాయి మొక్కల పెంపకానికి నిలయంగా మారిన రైస్ మిల్లులు
- పోలీసుల దాడిలో ఐదు మొక్కలు

**సుల్తానాబాద్, మార్చ్ 31 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని రైస్ మిల్లుల లో గంజాయి మొక్కల పెంపకానికి నిలయంగా మారింది. గంజాయి మొక్క లను పెంచడం సర్వ సాధార ణం అయిపోయింది. సమా చారం వస్తే పోలీసులు దాడు లు చేస్తున్నారే తప్ప రైస్ మిల్లు లను క్షుణ్ణంగా పరిశీలించి గంజాయి మొక్కలను పెంచు తున్న విధానాన్ని అరికట్టలేకపోతున్నారు. సుల్తానాబాద్ మండలంలో అత్యధిక మిల్లు లు ఉండడంతో వివిధ రాష్ట్రా ల నుండి వచ్చిన వల స కార్మికులు మిల్లులలో ఏం చేస్తున్నారు అనే వి షయాలను యాజమాన్యం పట్టించుకోకపోవడం తో ఏదో ఓ మిల్లుల గంజాయి మొక్కలు లభ్యం అవుతున్నాయి. వీటికి తోడు గంజాయి కి బానిస లైన కార్మికులు అసాంఘిక కార్యకలాపాలకు దొం గతనాలకు సైతం పాల్పడుతున్నారు. గతంలో రేగడి మద్దికుంట శివారులో ఓ రైస్ మిల్లులో గం జాయి మొక్క లభించగా అధికారులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. తాజాగా సుల్తా నాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో గల సిరి ఇండస్ట్రీస్ లోఏకంగా 5 మొక్కలు లభిమయ్యా యి. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సి బ్బంది రైస్ మిల్ వద్దకు చేరుకొని మొక్కలను ప రిశీలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ ఐ ని వివరణ కోరగా పూర్తి స్థాయిలో పరిశీలిస్తు న్నామని నిందితులు ఎవరైనా కేసు నమోదు చే స్తామని తెలిపారు.

## చందపల్లి ఈద్గా వద్ద భారీ బందోబస్తు




**పెద్దపల్లి రూరల్ మార్చి 30(నినాదం):** రంజాన్ పర్వదినం పుస్కరించుకొని చందపల్లి సమీపం లో గల ఈద్గా వద్ద పట్టణంలోని పలు మసీదుల వద్ద పెద్దపల్లి ఎ.సి.పి,జి,కృష్ణ పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముదస్తు డ్రోన్ కెమెరాల సహాయంతో ఎప్పటికప్పుడు పరిస్థితులు తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ వాఖ్యలు పూర్తిగా అవాస్తవం



**మంథని మార్చి 31( నినాదం న్యూస్):** రచ్చపల్లి గ్రామపంచాయతీ గెజిట్ విషయంలో రచ్చపల్లి కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ నర్సింగ రావు చేసిన వ్యాఖ్యలు పూర్తి అవాస్తవమని బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. సోమవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో బీఆర్ఎస్ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రచ్చపల్లి గ్రామపంచాయతీ గెజిట్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సాధ్యమైందని, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చొరవతో రచ్చపల్లి గ్రామ పంచాయతీకి గెజిట్ హోదా లభించిందని వారు పేర్కొన్నారు. మంత్రి మెప్పు కోసమే మాజీ సర్పంచ్ నర్సింగరావు అనాలోచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో ప్రజలకు అభివృద్ధి చేసి చూపిస్తానని మాట ఇచ్చి తప్పరని వారన్నారు. గ్రామ అభివృద్ధి విషయంలో ఏ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందో ప్రజలకు తెలుసని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా నిజ నిజాలు తెలుసుకొని మాట్లాడాలని పేర్కొన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, గుర్రం సదానందం, నల్లగొండ లింగయ్య, ఆశాడపు సురేష్, సింగనవేన కుమార్, సింగనవేన మల్లేష్, వడ్లకొండ శ్రీనివాస్, వంకుడోత్ విజయ్, నాగవత్ రాజు, నాగవత్ కిషన్, కొడారి రాజు, భీముని గోపాల్, కనవేన శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## నాపై తప్పుడు కేసు పెట్టారు



**మంథని మార్చి 31 (నినాదం న్యూస్):** మంథని ముత్తారం మండలానికి చెందిన తీర్థాల కొమురెల్లి తనపై తప్పుడు కేసు పెట్టారని సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం మండలం తహసిల్దార్ కార్యాలయా నికి మార్చి 21 న తన పంట పొలంలో మట్టి తీసుకోవ డానికి అనుమతి కొరకు ఎమ్మార్వోకు దరఖాస్తు ఇవ్వడానికి వెళ్లడం జరిగిందని, తహసీల్దార్ కార్యాలయం ముందు అధికార పార్టీ నాయకుడు నానా భూతులు తిడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తూ, తప్పుడు సాక్షాలు సృష్టించి అదే రోజు నాపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాడని, సాక్షులు కూడా తమకు ఏం తెలవదని అక్కడికి వెళ్లితే తమ పేర్లు పోలీసులు సాక్షులుగా పెట్టారని చెప్పిన వీడియో కూడా ఉందని అన్నారు. కొంతమంది అధికార పార్టీ ప్రతినిధులు నన్ను బెదిరిస్తున్నారని, నాకేమైనా జరుగుతే వీరిదే పూర్తి బాధ్యత అని బాధితుడు తెలిపాడు.

## ఘనంగా రంజాన్ వేడుకలు




**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 31 (నినాదం న్యూస్):** రంజాన్ పండుగను ముస్లింలు జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బడుగు బహుజనులు ఆర్థికంగా ఎదిగేందుకే..

# రాజీవ్ యువవికాస్ పథకం

- ఏప్రిల్ 5 వరకే ధరకాస్తుల స్వీకరణ
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి ఎక్కువ మంది యువతకు లబ్ధి చేకూర్చేందుకు కృషి
- ఉప ముఖ్యమంత్రితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి 31, (నినాదం న్యూస్):** రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని కూకట్పల్లి ఎమ్మార్వో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ గౌతం పాల్గొని మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో వార్డుల వారీగా ప్రజా పాలన కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 15,500 పైగా ఆన్లైన్లో దరఖాస్తులు రిజిస్టర్ అయ్యాయని కలెక్టర్ తెలిపారు మూడు రోజులు వరుస సెలవులు వచ్చినందున గడువు ముగింపు తేదీ పెంచాలని కలెక్టర్ కోరారు ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ గౌతం కూకట్ పల్లి ఎంఆర్ఓ ఆఫీస్ నుండి కలెక్టర్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. కూకట్పల్లి ఎంఆర్ఓ స్వామి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

- ఎస్పీ డివి శ్రీనివాసరావు

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 31 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి మార్చి 31 వ తేదీ నుండి ఏప్రిల్ 30 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కొలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## రంజాన్, ఉగాది పండుగలు..

# ఒకేరోజు రావడం శుభసూచకం

- ముస్లింలకు ప్రత్యేక పథకాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే..
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 31 (నినాదం న్యూస్):** రంజాన్, ఉగాది పండుగలు ఒకేరోజు రావడం శుభ సూచకమని, ఇది మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం రంజాన్ పండగ పర్వదినం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి తన నివాసంలో ముస్లిం మత పెద్దలను, ముస్లిం సోదరులను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర ఉపవాస దీక్షల దినం రంజాన్ పండుగ అని, కేసీఆర్ హయాంలో ముస్లిం సోదరులకు ప్రత్యేక పథకాలు రంజాన్ తోఫా, షాది ముబారక్, మైనార్టీ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. మైనార్టీల సంక్షేమ కోసం కృషి చేస్తానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్, బండారు కృష్ణ, ఉంగ్లం తిరుమల్, కంచే రవి, ప్రేమ్ నాథ్ రెడ్డి, నీల స్వామి, ఎండి.జోహెబ్ హుస్సేన్, సూర్యవంశం గిరి, చిట్యాల రాము, ఇమ్రాన్ బిన్ అలీ, సునీల్ వాల్మీకి, భాషా, గులాం ఖాదర్ ఖాన్, ఏకే పాషా, స్టార్ రహీం, యుగంధర్ రెడ్డి, క్రాంతి, రఘు, మోహన్, ఉల్లెం సంతోష్, తోట శ్రీను, ఖాదర్, ముని కుమార్, సాదిక్, ఖలీల్, యూసుఫ్, జావిద్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA



## ఫకీర్‌బాబా అవతారమెత్తిన

# జొన్నలగడ్డ

డీజే టిల్లుతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. ఈ క్రేజీ యాక్టర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టగా.. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ జాక్37 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా రోజుల తర్వాత రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. సిద్ధు జొన్నలగడ్డ ఈ సారి ఫకీర్ బాబా అవతారమెత్తి.. తనదైన స్టైల్ గెటప్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. జాక్.. ఇది కేవలం ఒక పేరు కాదు.. ఇది ఒక వైబ్.. ఇంకా ఛేదించాల్సిన మిస్టరీ.. జాక్ టీం నుంచి అందరికీ ఈద్ ముబారక్ అంటూ షేర్ చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇప్పటికే షేర్ చేసిన జాక్ టైటిల్ లుక్ పోస్టర్‌లో సిద్ధు గన్స్ పట్టుకుని ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. సిద్ధు జొన్నల గడ్డ మరోవైపు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమాలో కూడా నటిస్తున్నాడని తెలిసిందే. దీంతోపాటు టిల్లు 3 కూడా లైన్‌లో పెట్టగా.. దీనికి సంబంధించి నయా అప్‌డేట్ రావాల్సి ఉంది.



## మోనాలిసా సినిమా డైరెక్టర్

# అరెస్ట్.?


మహా కుంభమేళాలో పూసలు, రుద్రక్ష మాలలు అమ్మి సోషల్ మీడియాలో వైరల్ అయిన నిరుపేద అమ్మాయి మోనాలిసాకు సినిమా ఆఫర్ ఇచ్చిన దర్శకుడు సనోజ్ మిశ్రా అరెస్ట్ అయినట్లు తెలుస్తోంది. అత్యాచారం కేసులో ఢిల్లీ పోలీసులు అతడిని అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఇప్పటికే అతడి బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించిందని.. దీంతో పోలీసులు సనోజ్ మిశ్రాను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఝూన్సీకి చెందిన ఒక యువతిని సినిమాలో పాత్ర ఇప్పిస్తానని ప్రలోభపెట్టాడని దర్శకుడు సనోజ్ పై ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత సదరు అమ్మాయిని శారీరకంగా వేధించారని.. ఆమెను బెదిరింపులకు గురి చేస్తూ లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలు చెప్పిన వివరాల ప్రకారం 2020లో టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సనోజ్ మిశ్రాను కలిశానని..సినిమాలో అవకాశం ఇస్తానని చెప్పి ఎక్కువగా ఫోన్స్ చేసేవాడని.. ఆపై దర్శకుడు 17 జూన్ 2021న తనకు కాల్ చేసి ఝూన్సీ రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు చెప్పాడని.. తనను కలవడానికి రావాలని.. లేదంటే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడని బాధితురాలు పోలీసుల ఫిర్యాదులో పేర్కొంది. మరుసటి రోజు జూన్ 18, 2021న దర్శకుడు మళ్లీ ఫోన్ చేసి రైల్వే స్టేషన్‌కు రాకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారని.. చేసేది లేక రైల్వే స్టేషన్ కు వెళ్తే.. తనను రిసార్ట్‌కు తీసుకెళ్లాడని.. ఆ పై మత్తు మందు ఇచ్చి తనపై దాడికి పాల్పడ్డాడని.. ఆపై అసభ్యకరమైన ఫోటోస్, వీడియోస్ తీసి బెదిరించాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఆ తర్వాత పెళ్లి చేసుకుంటానని చెప్పి తనపై అనేకసార్లు దాడికి పాల్పడ్డారని.. సినిమాల్లో అవకాశాలు ఇప్పిస్తానని చెప్పడంతో ముంబై వచ్చి అతడితోనే జీవించడం ప్రారంభించానని చాలాసార్లు తనను కొట్టారని తెలిపింది. 2025 ఫిబ్రవరిలో తనను విడిచి పెట్టాడని.. ఫిర్యాదు చేస్తే తన అసభ్యకరమైన పోటోస్, వీడియోస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరిస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. ఇదిలా ఉంటే సనోజ్ మిశ్రా కుంభమేళా మోనాలిసాకు ది డైరీ ఆఫ్ మణిపూర్ సినిమాలోని ఓ పాత్రకు ఆమెను ఎంపిక చేసుకున్నాడు.



అందాల చిన్నది కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. నేను శైలజా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. తర్వాత నాని సరసన నేను లోకల్ మూవీలో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ సినిమా తర్వాత కీర్తికి వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ వరస సినిమాలు, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకొని స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది. దసరా మూవీతో పాన్ ఇండి క్రేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ, మహానటితో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇక ఇటీవలే తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న ఈ నటి, ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తుంది. తాజాగా ఈ చిన్నది బ్లాక్ చీరలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇందులో కీర్తి తన ఘాటు, అందాలను చూపిస్తూ.. వయ్యారంగా, తన ఒంపు సొంపులతో యూత్ ను తెగ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## అందం, అభినయం

# ఈ ముద్దుగుమ్మ సొంతం



## తెలుగుదనం

# ఉట్టిపడుతున్న అనన్యనాగళ్ల

అందాల ముద్దుగుమ్మ అనన్యనాగళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది ఈ చిన్నది. ఈ మూవీ తర్వాత ఈ బ్యూటీకి చాలా సినిమాల్లో అవకాశాలు రావడంతో వరసగా వెబ్ సిరీస్ లు, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ సమయం దొరికినప్పుడల్లా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన ఫ్యాన్స్ తో చిట్ చాట్ చేస్తుంటుంది. అంతే కాకుండా వరస ఫొటో షూట్స్ చేస్తూ.. కుర్రకారును తన వైపుకు లాక్కుంటుంది. ఇక తాజాగా ఈ చిన్నది తన ఇన్ స్టాలో ట్రెడిషనల్ లుక్ లో ఉన్న ఫొటోలు షేర్ చేసింది. ఉగాది పండుగ సందర్భంగా లంగావోణీలో అందంగా తయారైంది ఈ తెలుగు పిల్ల. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్, అనన్యను చూస్తే తెలుగు అందం ఉట్టిపడుతుంది. పరికిణిలో ఎంత ముద్దుగుందో అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.

# ఉగాది పూజల్లో క్లింకార

రామ్ చరణ్, ఉపాసన ముద్దుల గారాల పట్టి క్లింకార గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. 2023 జూన్ 20న క్లింకార జన్మించగా, ఆ సమయంలో అభిమానులు పెద్ద ఎత్తున పండగలే జరిపారు. తాజాగా మెగా కోడలు ఉపాసన తన ఇంట్లో ఉగాది పండగ వేడుకలకి సంబంధించి ఓ వీడియో షేర్ చేసింది. ఇందులో ఉపాసన, క్లింకార, సురేఖలు పూజ మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్నట్టు కనిపించింది. అయితే ఇందులో క్లింకార ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారిని ఫేస్‌ని లవ్ ఎమోజీతో కవర్ చేసిన కూడా సైడ్ యాంగిల్‌లో కాస్త కనిపిస్తుండడంతో ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. బేబి పింక్ డ్రెస్ ధరించి పద్ధతిగా పూజలో కూర్చున్న క్లింకార ఫోటోలని నెటిజన్స్ తెగ వైరల్ చేస్తున్నారు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741